ప్రజాశక్తి
శనివారం 28 జనవరి 2023



ఇఎస్ఐలో మందుల్లేవ్..!

- నొప్పుల, విటమిన్ మాత్రల కొరత - రోగుల్లో తీవ్ర అసంతృప్తి

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కార్మికులకు వైద్య సేవలు అందించే ఇఎస్ఐ వైద్యశాలలో మందులు నిండుకున్నాయి. నొప్పుల మాత్రలు, విటమిన్ మాత్రలు అసలు లేకపోవడంతో నొప్పులతో బాధపడుతూ వచ్చిన రోగులకు నిరాశే మిగులుతోంది. దీంతో రోగుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది...



కర్నూలు ధర్మాపేటలోని ఇఎస్ఐ వైద్యశాల

కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు కార్మిక బీమా వైద్యశాలలో వైద్య సేవలు, మందులు అందించాల్సి ఉంటుంది. దాని కోసం పలు ప్రాంతాల్లో ఇఎస్ఐ డిస్పెన్సరీలు ఉన్నాయి. కర్నూలు నగరంలో వేల సంఖ్యలో కార్మికులు ఉన్నారు. వారి వేతనంలో 0.75 శాతం ఇఎస్ఐ కోసం కోత పడుతుంది. కర్నూలు నగరానికి సంబంధించిన ఇఎస్ఐ వైద్యశాల ధర్మాపేటలో ఉంది. దానికి రోజూ 100 నుంచి 200 మంది రోగులు వైద్య సేవల కోసం వస్తుంటారు. ప్రస్తుతం ఆ వైద్యశాలలో వివిధ రకాల మాత్రలు, మందులు లేకపోవడంతో ఉన్న మందులనే రోగులకు అందిస్తున్నారు. నొప్పుల మాత్రలు, స్ప్రే, ఆయింట్‌మెంట్, విటమిన్ మందులు లేకపోవడంతో నొప్పులతో బాధపడుతూ వచ్చిన రోగులందరికీ డోలో 650 మాత్రలు, ట్రిసోలివ్ సిరప్ అందిస్తున్నారు. నిజానికి ట్రిసోలివ్ సిరప్‌ను లివర్ సంబంధిత వ్యాధులకు ఇవ్వాల్సి ఉండగా దాన్నే విటమిన్ సిరప్ అంటూ రోగులకు ఇస్తున్నారు. విటమిన్ మాత్రలు, ఇతర నొప్పుల మాత్రలు అడిగిన వారికి అవి లేవంటూ సిబ్బంది సమాధానం ఇస్తున్నారు. గతంలో ఇఎస్ఐ వైద్యశాల బుధవారపేటలో ఉండగా దాన్ని దాదాపు తొమ్మిది నెలల క్రితం ధర్మాపేటకు మార్చారు. దాంతో రోగులు వెళ్లాలంటే ఆటో ఛార్జీలకు కనీసం రూ.100 నుంచి రూ.200 వెచ్చించాల్సి వస్తోంది. కనీసం మందులు ఇస్తారని ఆశతో రోగులు వైద్యశాలకు వస్తున్నా కేవలం నామమాత్రపు మాత్రలను ఇస్తుండటంతో రోగుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. నెల నెలా డబ్బులు కడుతున్నా తమకు ఆరోగ్యం బాగాలేనప్పుడు మందులు కూడా పూర్తి స్థాయిలో ఇవ్వడం లేదని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కనిపించని అప్పిలేట్ అథారిటీ బోర్డు

సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారం కోసం ఎవరిని సంప్రదించాలి, ఫిర్యాదు కోసం అప్పిలేట్ అథారిటీగా ఎవరిని సంప్రదించాలి అని తెలిపేలా బోర్డు ఏర్పాటు చేయాల్సి ఉండగా కర్నూలు ఇఎస్ఐ వైద్యశాలలో ఆ బోర్డు ఎక్కడా కనిపించడం లేదు. గతంలో బుధవారపేటలో ఉన్న బోర్డును కూడా ఏర్పాటు చేయలేదు.

గతంలోనూ ఇలా..

కర్నూలు ఇఎస్ఐ వైద్యశాలలో గతంలోనూ పలు రకాల ఘటనలు చోటు చేసుకున్నాయి. వైద్యులు లేని సందర్భంలో ఓ ఫార్మసిస్ట్ రోగులను చూసి మందులు రాసి, ఆ మందులు ఇచ్చి పంపారు. వైద్యులు సక్రమంగా ఉండని సందర్భాలు కూడా చాలానే ఉన్నాయని రోగులు చెబుతున్నారు.

ప్రయాసపడి వచ్చా

ఒళ్లు నొప్పులతో బాధపడుతూ చాలా ప్రయాస పడుతూ బిల్డింగ్స్ నుంచి ఇఎస్ఐ ఆస్పత్రికి వచ్చాను. నాలుగు మాత్రలు మాత్రం ఇచ్చారు. నొప్పుల మాత్రలు లేవు అన్నారు. గతంలో నొప్పుల మాత్రలు, స్ప్రే, విటమిన్ మాత్రలు ఇచ్చేవారు. ఈ సారి అవేమీ ఇయ్యలేదు. అంత కష్టపడి వచ్చింది ఈ రెండు మాత్రల కోసమేనా?

- లక్ష్మమ్మ, వీకర్ సెక్షన్ కాలనీ.

ఆ మందులే పని చేస్తాయి

నొప్పులతో బాధపడేవారికి ఇస్తున్న డోలో మాత్ర, ట్రిసోలివ్ సిరప్ పని చేస్తాయి. ఇంకా వేరే ఏదైనా సమస్య ఉండి మందులు ఇవ్వాలంటే నిపుణులైన డాక్టర్లు రాసిన చీటీ తీసుకురావాలి. వైద్యశాలను మార్చడం వల్ల అప్పిలేట్ అథారిటీ బోర్డును ఏర్పాటు చేయలేదు.

- డాక్టర్ ఈశ్వరి బాయి, ఇఎస్ఐ వైద్యాధికారి.

భూ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

దేవదాయ శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీచేసినా వాటిని బుట్ట దాఖలు చేశారని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ అన్నారు. శుక్రవారం ఓర్వకల్ మండలం శకునాల గ్రామంలోని సర్వేనెంబర్ 155 - 163 లో 18 ఎకరాల శ్రీ కాశీ రామేశ్వర స్వామి భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలు జరిపిన ప్రాంతాన్ని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.నాగన్న, రైతు సంఘం మండల కార్యదర్శి చంద్రబాబు నాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చాంద్‌బాషా లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.నాగన్న మాట్లాడుతూ శ్రీ కాశి రామేశ్వర స్వామి భూముల్లో కాంట్రాక్టర్లు యథేచ్ఛగా మట్టిని తవ్వి సోలార్ పరిశ్రమకు, వెంచర్లకు అమ్ముతుంటే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. అనేకసార్లు గ్రామ, మండల అధికారులకు కలెక్టర్‌కు విన్నవించినా పట్టించుకునే నాధుడే లేడని విమర్శించారు. 18 ఎకరాల భూమిని రెండు సంవత్సరాల కాలంలో పది అడుగులకు పైగానే తవ్వేశారంటే ప్రజాధనాన్ని ఏ విధంగా కొల్లగొట్టారో అర్థమవుతుందని అన్నారు. గతంలో ఆ భూములను సాగు చేసి వచ్చిన డబ్బుతో శ్రీ కాశీ రామేశ్వర స్వామి పూజా పునస్కారాలు ఇతర ఖర్చులకు ఉపయోగించే వారని, అలాంటి భూములను సాగుకు పనికి రాకుండా చేయడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ మట్టిని తవ్వేసిన కాంట్రాక్టర్ల పైన చర్యలు తీసుకుని ఆ భూములను సాగు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దేవాదాయ శాఖ అధికారులు గత ఐదు రోజులుగా ఆ భూములను పరిశీలించడానికి ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారన్నారు. ఆ గుడికి పూజారి లేడని అక్రమార్కుల కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా దేవాదాయశాఖ అధికారులు స్పందించి ఆ భూములను పరిశీలించి అక్రమంగా మట్టి తవ్విన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జి.వెంకటకృష్ణకు పురస్కారం పట్ల హర్షం

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్

ప్రముఖకవి జి.వెంకటకష్ణకు తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారం ఇవ్వడం పట్ల హర్షం ప్రకటిస్తున్నామని సాహితీస్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ హర్షం ప్రకటించారు. ఈ మేరకు జి.వెంకటకృష్ణను ముద్రికా కళాస్రవంతి కార్యాలయంలో కలసి అభినందించారు. తెలుగు విశ్వవిద్యాలయం 2020 సంవత్సరానికి దేవరగట్టు కథల సంపుటికి ఈ పురస్కారం రావడం సముచితమైన నిర్ణయమని ముద్రిక కళాస్రవంతి అధ్యక్షులు పి.భాస్కర్ సాహితీసవంతి నగర అధ్యక్షులు డి.అయ్యన్న, ఏవి రెడ్డిలు వివరించారు.



రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు స్పోర్ట్స్

జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 66వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 17 అండర్ 14 బాలబాలికల ఫెన్సింగ్ పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక ఏ క్యాంప్ మాంటిసోరి స్కూల్లో ఏర్పాటుచేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం. రమా జ్యోతి అండర్ 17 బాలికల విభాగం పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆమె ఫెన్సింగ్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ క్రీడా అత్యంత చాకచక్యమైన మెలకువలతో కూడినదని క్రీడాకారులు అత్యంత చురుకుదనంతో పోటీలలో ప్రత్యర్థ పై విజయం సాధించేందుకు కృషి చేయాలని ఆమె కోరారు. క్రీడాకారులు గెలుపు ఓటమిలకు అతీతంగా పోటీలలో పాల్గొనడమేలక్ష్యంగా భావించాలని ఆమె కోరారు. రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల రాష్ట్రపరిశీలకులు నిత్య ప్రభాకర్ మాట్లాడుతూ ఈ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో క్రీడాకారులు వారి క్రీడా నైపుణ్యతలను ప్రదర్శించి విజయం సాధించాలన్నారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఫెన్సింగ్ క్రీడాకారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసి జాతీయస్థాయి పోటీలకు పంపనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి జోసెఫ్ లక్ష్మయ్య మాట్లాడుతూ 13 జిల్లాలకు చెందిన అండర్ 14, అండర్ 17 విభాగంలో దాదాపు 900 మంది క్రీడాకారులు 150 మంది క్రీడా నిర్వహణ అధికారులు పోటీలలో పాల్గొంటున్నారన్నారు. రాష్ట్ర ఫెన్సింగ్ పోటీల ప్రారంభం కార్యక్రమంలో భాగంగా మాంటిసోరి స్కూల్ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అతిథులను క్రీడాధికారులను అలరింప చేశాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టెక్నికల్ అధికారి విశ్వనాథ్, జిల్లా పిఇటిలు సంఘం కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లునంద్యాల జిల్లా పిఇటీలు పాల్గొన్నారు.


పోటీలను ప్రారంభిస్తున్న అతిథులు



మాట్లాడుతున్న బెల్లం మహేశ్వరరెడ్డి

చిరుధాన్యాల సాగు ప్రోత్సహించాలి

వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

చిరుధాన్యాలు సాగుకు రైతులను ప్రోత్సహించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి పేర్కొన్నారు. అందుకు రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కర్నూలు జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ రబీ లో సాగు చేసిన పంటలకు సంబంధించి ఈ క్రాప్ నమోదు ఎంత శాతం పూర్తి చేశారని వ్యవసాయ శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల ఎరువులు రైతులకు అందుబాటులో పెట్టుకోవాలన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఉత్పత్తి చేసిన చిరుధాన్యాలు రైతు భరోసా కేంద్రాల ద్వారా మంచి ధరలకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారిని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, పశు సంవర్ధక శాఖ అధికారి రామచంద్రయ్య మత్స్య శాఖ అధికారి శ్యామల , తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి సోమవారం ఫొటోలు తీయాలి

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

విద్య శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న నాడు నేడు పనుల గురించి ప్రతి శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ హాలు నందు మండల విద్యాశాఖ అధికారులు, మండల ఇంజనీర్లు, ఇంజనీరింగ్ సహాయకులు, వార్డ్ ఎమినిటీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. నాడు నేడు నాకు సంబంధించి ఫోటోలను క్యాప్చర్ చేయని పాఠశాలలు కర్నూలు రెవిన్యూ డివిజన్‌లో 72 ఉన్నాయని, ఈ 72 పాఠశాలల్లో ఎటువంటి సమస్యలు లేకపోయినప్పటికీ ఫోటోలను తీయలేదని, వాటిని ఆన్ లైన్ లో నమోదు చేయలేదని జిల్లా పరిషత్ సిఇఒ , సమగ్ర శిక్ష పథక సమన్వయకర్త, జిల్లా విద్యాశాఖ అధికారి, సూపరింటెండెంట్ ఇంజనీర్ పిఆర్ సంయుక్తంగా పాఠశాలల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సమగ్ర శిక్ష పథక సమన్వయకర్త డాక్టర్ కె. వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతి ఇంజనీరింగ్ సహాయకులు , వార్డ్ ఎమినిటీ సెక్రటరీలు ప్రతి సోమవారం నాడు నేడు భౌతిక ప్రగతిని మొబైలులో అప్లోడ్ చేయాలని తెలిపారు. లేనియెడల పని ప్రారంభించని పాఠశాలల జాబితాలోకి వెళుతుందన్నారు. ఈ విషయం పట్ల అత్యంత జాగ్రత్తతో మెలిగి ప్రతి సోమవారం ఫోటోలను తీసి పంపించాలన్నారు. ఫోటోలను క్యాప్చర్ చేయడానికి ఏవైనా సాంకేతిక ఇబ్బందులు లేక ఇతర ఇబ్బందులు ఏవైనా ఉన్నట్లయితే ఈ సమావేశంలో రాతపూర్వకంగా సమర్పించి వాటికి పరిష్కారం కనుగొని పని పురోగతిని సాధిస్తూ ముందుకు వెళ్లాలన్నారు. పంచాయతీ రాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ డిపార్ట్మెంట్ ఇంజనీరింగ్ సహాయకులు చేయవలసిన పనులను అర్థమయ్యే విధంగా వివరించి వాటి ఆవశ్యకతను తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ మనబడి నాడు నేడు భౌతిక ప్రగతి అవశ్యకతను తెలియజేస్తూ, జిల్లాలో ఖర్చు చేయని ముత్తం రూ.3 కోట్ల వరకు పాటశాలల ఖాతాలలో ఉందన్నారు. ప్రతి ఇంజనీరింగ్ సహాయకులు , వార్డ్ ఎమినిటీ సెక్రటరీలు ఈ మొత్తానికి సమానమైన పనిని చేయించాలని, అందుకు సంబంధించి ఏవైనా సరే ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా పని చేయని వారి విషయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటారని తెలియజేశారు.


మాట్లాడుతున్న డాక్టర్ వేణుగోపాల్


వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పి.కోటేశ్వరరావు, జెసి, డిఎంహెచ్‌ఒ

యువతకు ఉపాధి కల్పించండి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో నైపుణ్య అభివద్ధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అన్ని జిల్లా కలెక్టర్లకు సూచించారు. గురువారం సచివాలయం నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ అనీమియా , రక్తహీనతతో ఉన్న వారికి పౌష్టికాహారం అందించి వారిని రక్తహీనత నుంచి బయటకు తెచ్చేలా కృషి చేయాలని ఐసిడిఎస్ పిడి , జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించి ఏమైనా లోపాలు ఉంటే వారికి మెరుగైన భోజనం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందరం నుండి జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో క్రీడల్లో పాల్గొనండి

ఆర్‌యు ఉపకులపతి ఆచార్య ఆనందరావు

ప్రజాశక్తి-కర్నూల్ స్పోర్ట్స్

విద్యార్థులు క్రమశిక్షణతో క్రీడల్లో పాల్గొన్నప్పుడే క్రీడాభివృద్ధి సాధ్యమని ఆర్‌యు ఉపకులపతి ఆచార్య ఆనంద రావు అన్నారు. శుక్రవారం రాయలసీమ యూనివర్సిటీ కేంద్రంగా జరుగుతున్న అంతర్ డిగ్రీ కళాశాలల క్రికెట్ కర్నూలు జోన్ పోటీలను యూనివర్సిటీ విసి ఆనందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాయలసీమ యూనివర్సిటీ ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. ఇటీవల మహిళ బ్యాడ్మింటన్‌లో ఆల్ ఇండియా విశ్వవిద్యాలయాల పోటీలలో ఆర్‌యు జట్టుకు మూడో స్థానం లభించిందని అన్నారు. అంతకుముందు వైస్ ఛాన్సలర్ క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. పోటీల నిర్వాహక కార్యదర్శి డాక్టర్ కెవి శివ కిషోర్, డిగ్రీ కళాశాల వ్యాయామ అధ్యాపకుల సంఘం నాయకుడు డాక్టర్ వై.కళ్యాణ్ కుమార్, వ్యాయామ అధ్యాపకులు పాల్గొన్నారు. విజేతలు సాయికృష్ణా కాలేజ్ 2 వికెట్లకు 73 పరుగులు చేసి విజయం సాదించి సాయికృష్ణా డిగ్రీ కాలేజ్ 8 వికెట్లతో ఆర్‌సి రెడ్డి కాలేజీపై గెలుపొందింది.


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న విసి.ఆనందరావు

20వ వార్డు సమస్యలపై సిపిఎం వినతి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలోని 20వ వార్డు పరిధిలోని బిటిఆర్.నగర్‌లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, బిటిఆర్‌నగర్ లోని ఇళ్లపై ఉన్న హై వోల్టేజ్ కరెంటు వైర్లను తొలగించాలని కోరుతూ సిపిఎం వార్డు కార్యదర్శి బి.రాధాకష్ణ, సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. నరసింహులు, ఐద్వా జిల్లా నాయకురాలు ఇఎల్‌ఎస్.రత్నమ్మ, వార్డు నాయకులు డి.సుబ్బరాయుడు, పెద్దబాబు, డివైఎఫ్ఐ వార్డు అధ్యక్షులు సూర్య బృందం 53వ సచివాలయ కార్యదర్శి మహబూబ్ బాషా కాలనీ ప్రజల సంతకాలతో కూడినవినతి పత్రం ఇచ్చారు. సచివాలయ సెక్రెటరీకి సిపిఎం నాయకులు సమస్యలను వివరించారు. బిటిఆర్ నగర్ కాలనీ ఏర్పడి ఇప్పటికి 30 సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికీ డ్రెయినేజీకాలువలు నిర్మించలేదన్నారు. డ్రైనేజీ కాలువ లేనందువలన కాలనీలో మురుగు నీరు నిలిచిపోయి దోమలకు, పందులకు నిలయాలుగా మారి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. రోడ్లు సరిగా లేకపోవడం వల్ల రాకపోకలు చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు. కాబట్టి డ్రైనేజీ కాలువలు, రోడ్లను వెంటనే వేయాలని, బిటిఆర్.నగర్ ఇళ్లపైన హై వోల్టేజీ కరెంటు తీగలు వెళ్లడం వల్ల ప్రమాదాలకు నిలయాలుగా ఉంటున్నాయి. ఇళ్లపైకి పిల్లలు పెద్దలు వెళ్లాలి అన్న కూడా భయం భయంగా జీవనం కొనసాగిస్తున్నారు. వెంటనే ఈ హైవోల్టేజ్ వైర్లను ఇళ్లపై నుంచి మార్చాలన్నారు. చాలాసార్లు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చినా ఇంతవరకు మా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. సచివాలయ కార్యదర్శి మహబూబ్ బాషా మాట్లాడుతూ మీరు ఇచ్చిన అర్జీని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలు వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.


సచివాలయ కార్యదర్శికి వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

రాజకీయాలకు అతీతంగా పథకాలు

గడపగడపకు మనప్రభుత్వంలో హాఫీజ్‌ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

రాజకీయాలు, కుల, మతాలకు అతీతంగా అందరికి వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలు వర్తింప జేస్తుందని కర్నూలు ఎమ్మెల్యే ఎం.ఎ.హాఫీజ్‌ఖాన్ అన్నారు. కర్నూలు నగరంలోని 7వ వార్డు18వ సచివాలయం చున్నాం వీధి, పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్‌కు స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ మాట్లాడుతూ ఈ మూడేళ్ళ కాలంలో ముఖ్యమంత్రి పార్టీలకు , రాజకీయాలకు అతీతంగా అందరికీ మంచి చెయ్యాలనే ఆలోచనతో అందించే సంక్షేమ పథకాలు ఇస్తున్నారన్నారు. వాటిని పరిశీలించాలని ప్రతి ఇంటికి కూడా సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఎవరైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు రాకపోతే వారికీ ఇప్పించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా మూడేళ్ల పరిపాలన గురించి వివరించారు. ప్రతి ఇంటికి న్యాయం చేసిన ప్రభుత్వం మనదని, ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టిన ప్రభుత్వం మనదన్నారు. కోవిడ్ కష్టాలున్నా సరే చెప్పిన సమయానికి చెప్పిన కార్యక్రమం బటన్ నొక్కి ప్రజల ఖాతాల్లో జమ చేసిన గొప్ప మనసున్న ప్రభుత్వం మనదన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక వార్డు కార్పొరేటర్ జుబైర్ అహ్మద్, వైసిపి నాయకులు నవీద్ పర్వేజ్, అన్వర్, నజీర్, ఖలీల్, లతీఫ్‌వైసిపి ముఖ్య నాయకులు, ఎఇ. రాచయ్య , జగదీశ్ , మెప్మా ఆర్‌పిలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


ప్రజల సమస్యలు వింటున్న కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ.హాఫీజ్‌ఖాన్

బిఎస్ఎన్ఎల్ సేవలను ఉపయోగించుకోండి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

బిఎస్ఎన్ఎల్ టెలికాం సేవలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని భారత ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బిఎస్ఎన్ఎల్ సేవలను ఉపయోగించుకావాలని కర్నూలు బిజినెస్ ఏరియా జనరల్ మేనేజర్ జి.రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. బిఎస్ఎన్ఎల్ భారత్ ఫైబర్ ఇంటర్నెట్ ద్వారా 30 ఎంబిపిఎస్ నుంచి 300 ఎంబిపిఎస్ వరకు అత్యధిక స్పీడుతో ఇంటర్నెట్ సేవలను , ఇంటికి వైఫై, అన్లిమిటెడ్ కాలింగ్ , ఒటిటి లను అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కేవలం రూ.399 ఇంటర్నెట్ , పట్టణ ప్రాంత వారికి రూ. 449 నుండి ఇంటర్నెట్ ప్లాన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. త్వరలో ఇంటర్నెట్ ప్రోటోకాల్ టెలివిజన్ (ఐపిటివి) సర్వీసు ఇటీవలే ఒక ప్రైవేటు టివి ఛానల్ తో అనుసంధానమై బిఎస్ఎన్ఎల్ ఐపిటివిని ఆంధ్రప్రదేశ్ సర్కిల్ నందు విజయవాడలో బిఎస్ఎన్ఎల్ సిఎఫ్ ఎ డైరెక్టర్ వివేక్ బంజల్ ప్రారంభించారని తెలిపారు. బిఎస్ఎన్ఎల్ ఐపిటివి ద్వారా బ్రాడ్బ్యాండ్, టివి కోసం ప్రత్యేకంగా రెండు వేర్వేరు కనెక్షన్లతో పని లేకుండా ఒకే కనెక్షన్‌తో నాణ్యమైన ఇంటర్నెట్ , టివి ఛానళ్లు లభిస్తాయని తెలిపారు. త్వరలో 4జి సేవలను కూడా బిఎస్ఎన్ఎల్ ప్రవేశపెట్టనుందని తెలిపారు. బిఎస్ఎన్ఎల్ సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకొని బిఎస్ఎన్ఎల్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

గురుకుల పాఠశాలకు పోరంబోకు స్థలాన్ని వదలాలి

ప్రజాశక్తి సి బెళగల్

సి.బెళగల్‌లోని గురుకుల పాఠశాలకు పోరంబోకు స్థలంలో తాగునిటీ బోర్లు వేశారని పాఠశాలకే ఆ స్థలం వదలాలని గురుకుల ప్రిన్సిపల్ బలరాం సంబంధించిన రైతును కోరారు. శుక్రవారం పోలీసులతో, పరిషత్, రెవిన్యూ అధికారులతో వెళ్లి పరిశీలించి ఇబ్బంది లేకుండా చూడాలని పేర్కొన్నారు. గురుకుల ప్రారంభించి 30 ఏళ్ళు అయ్యిందని ప్రస్తుతం బోర్లకు స్థలం వదలనిచో విద్యార్థులకు తాగునీటి కష్టాలు తప్పవని రైతుతో తెలిపి బాధ్యతగా మెలగాలని పేర్కొన్నారు.


స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

సి బెళగల్ లో పరిసరాలను యంత్రాంగం తనిఖీ

ప్రజాశక్తి సి బెళగల్

సి.బెళగల్ లో ఎంపిడిఒ రాముడు, ఇఒఆర్‌డి సందీప్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ గోనెనా యక్, కార్యదర్శి నాగరాజు నబిచికెన్ సమీపంలో పారిశుధ్యంపై పరిసరాలను శుక్రవారం తనిఖీ చేశారు. కాల్వల్లో ఎప్పటి కప్పుడు మురుగును తొలగించి రోడ్లను శుభ్రంగా ఉంచాలని కార్మికులతో అన్నారు. ఇళ్ల చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని స్థానికులకు సూచించారు. దోమల నివారణకు పిచికారీ వంటి చర్యలు చేపట్టారు.


పరిసరాలను పరిశీలిస్తున్న అధికారులు

నేటికీ మురుగు దిబ్బల మధ్యే జీవనం

- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు

ప్రజాశక్తి - నందవరం



పరిసరాలను పరిశీలిస్తున్న ఆనంద్ బాబు

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలై పదేళ్లు పూర్తయినా, నిధుల కేటాయింపులో, దళితుల ప్రత్యక్ష ప్రయోజనాలకు ఖర్చు పెట్టడంలోనూ ఉన్న లోపం వల్ల దళితులు నేటికీ మురుగు దిబ్బల మధ్యే జీవిస్తున్నారని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.ఆనంద్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని కనకవీడు గ్రామంలో కాటికాపరి, గుంతలు తీసే బేగరుల సంఘం మండల కార్యదర్శి పూజారి నాగప్ప మనవడు లక్ష్మినారాయణ, శిరీష వివాహానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆనంద్ బాబు, కెజిబిఎస్ జిల్లా కార్యదర్శి ఎన్‌జి.కృష్ణ, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మామిడికాయల రాజు దళిత పేటను పరిశీలించి, దళితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడారు. సబ్ ప్లాన్ చట్టాన్ని పరిమితులకు తావు లేకుండా శాశ్వతంగా, పకడ్బందీగా ఎందుకు అమలు చేయాలని కోరుతున్నామో.. ఈ దళిత పేటలను పరిశీలిస్తే అర్థమవుతుందని తెలిపారు. తరతరాలుగా అంటరానితనం, ఆకలి దప్పులతో దళితులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కనకవీడులో 200 కుటుంబాలు ఉన్న దళితపేట ప్రజానీకం 5 వీధుల్లో నివసిస్తుంటే, ఒక వీధిలో రోడ్డేశారని తెలిపారు. అధికారిక వివక్షకు గురైన కనకవీడు గ్రామ దళితపేట రోడ్లు, కాలువలు లేక మురుగు దిబ్బల మధ్య జీవనం కొనసాగిస్తోందని చెప్పారు. తాగే నీటిని సైతం మురుగు, పాచి మధ్యనే పట్టుకోవాలని తెలిపారు. పట్టుకునే నీరు కూడా దళితేతరులతో సమానంగా వచ్చే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ జోక్యం చేసుకొని కనకవీడు గ్రామ దళితపేట సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే కెవిపిఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

క్రీడలకూ ప్రాధాన్యత ఇవ్వండి : జడ్‌పిటిసి

ప్రజాశక్తి - చిప్పగిరి



క్రీడా దుస్తులను అందజేస్తున్న జడ్‌పిటిసి విరుపాక్షి

చదువుకునే ప్రతి విద్యార్థీ చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇచ్చి రాణించాలని జడ్‌పిటిసి విరుపాక్షి తెలిపారు. శుక్రవారం నేమకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అబ్రహాం లింకన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగిన క్రీడల్లో రాణించిన విద్యార్థులకు జడ్‌పిటిసి తనవంతుగా క్రీడా దుస్తులు, కప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడారు. గతంలో పాఠశాల విద్యార్థులకు రూ.40 వేల విలువ చేసే భోజనం ప్లేట్లను, ఇప్పుడు క్రీడా దుస్తులను అందజేసినందుకు జడ్‌పిటిసికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జడ్‌పిటిసి మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాఠశాలల అభికృద్ధికి ఇచ్చిన ప్రాధాన్యత దేనికీ ఇవ్వలేదని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలో ఏవైతే వసతులు ఉన్నాయో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఆ వసతులు ఉండాలని సమకూర్చారని చెప్పారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు క్రీడల కోటాలో ప్రభుత్వ ఉద్యోగం పొందడానికి అర్హత ఉంటుందన్నారు. అనంతరం వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చిప్పగిరి ఉప సర్పంచి పెద్ద పెద్దయ్య, వాల్మీకి మండలాధ్యక్షులు లోకనాథ్, వైసిపి నాయకులు గురుదాసు, మోహన్, మల్లికార్జున, రాజు, తిప్పయ్య, తిమ్మప్ప పాల్గొన్నారు.

'యువగళం' తో వైసిపి గుండెల్లో రైళ్లు..!

- కేంద్ర మాజీ మంత్రి కోట్ల

ప్రజాశక్తి - నందవరం



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న కోట్ల

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర చేపడుతూ, ప్రజాక్షేత్రంలోకి రానుండడంతో వైసిపి నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని ముగతి గ్రామంలో టిడిపి కార్యకర్త బి.లక్ష్మన్న కుమారుడు బి.రంగనాథ్ వివాహానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిది మోసకారి సంక్షేమమని, పేదలు మొదలుకొని యువత, రైతులు, ఉద్యోగులను మోసం చేశారని విమర్శించారు. జగన్ పాలనలో రైతుకు భరోసా లేకుండా పోయిందని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వానికి ధనయజ్ఞం, తప్ప జలయజ్ఞం తెలియదని దుయ్యబట్టారు. సాగునీటి మోటార్లకు మీటర్లు బిగించేందుకు జిఒ తీసుకొచ్చి రైతులకు ఉరితాళ్లు బిగించారని మండిపడ్డారు. టిడిపి హయాంలో రూ.64 వేల కోట్లతో 23 ప్రాజెక్టులు పూర్తి చేసి 32 లక్షల ఎకరాలను స్థిరీకరణ చేసి, 7 లక్షల ఎకరాల నూతన ఆయకట్టుతో పాటు పోలవరం పనులను 71 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల పనులు ప్రారంభించేలా ముఖ్యమంత్రి జగన్‌పై ఒత్తిడి తెచ్చే దమ్ము, ధైర్యం జిల్లా మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఎక్కడిదని ప్రశ్నించారు. టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న, కనక వీడు పెద్ద ఈరన్న ఉన్నారు.

చేదోడు కష్టాలు..

- సచివాలయం చుట్టూ తిరిగిన

ప్రజాశక్తి - ఆదోని

జగనన్న చేదోడు పథకం కింద ఆర్థిక సహాయం పొందేందుకు లబ్ధిదారులు అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఏడాదికోసారి లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించడంతో తక్కువ సమయంలో వివరాలు సమర్పించేందుకు కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నామని లబ్ధిదారులు వాపోతున్నారు. ఈనెల 24న 'చేదోడు' ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆన్‌లైన్‌లో అనుమతి వచ్చిందని తెలిపారు. 26వ తేదీ చివరి రోజు అని అందులో పేర్కొన్నారు. 26న రిపబ్లిక్ డే సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినం కావడంతో సర్టిఫికెట్లు సిద్ధం చేసుకునేందుకు లబ్ధిదారులు అవస్థలు పడ్డారు. 27న మధ్యాహ్నం వరకు ఆన్‌లైన్‌లో సమయం ఉన్నప్పటికీ సర్వర్ మొరాయించడంతో లబ్ధిదారుల వివరాలు నమోదు కాని పరిస్థితి ఏర్పడింది. వివరాలు సక్రమంగా ఉండాలని, ఏమాత్రం అవకతవకలు జరిగినా సంబంధిత వెల్ఫేర్ సెక్రటరీ బాధ్యత అని అధికారుల ఆదేశాలు ఇవ్వడంతో ఉద్యోగులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఆదోని పట్టణంలో లాండ్రీ టైలర్లు అర్హులైన వారు 1300 మందికి పైగా లబ్ధిదారులు ఉన్నారు. వారి ఆర్థిక బలోపేతం కోసం ప్రభుత్వం ప్రతేడాది రూ.10 వేల ఆర్థిక సహాయం ఇస్తుంది. గతంలో అర్హులైన వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెప్పడంతో కులం, ఆదాయం సర్టిఫికెట్లు దరఖాస్తు చేసుకోవాలని, లేబర్ సర్టిఫికెట్ కూడా ఉండాలని, అది కూడా సచివాలయంలోనే పొందాలని మెలిక పెట్టడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. పగటిపూట సర్వర్ పూర్తిస్థాయిలో పని చేయకపోవడంతో వివరాల నమోదుకు ఇబ్బంది అంటున్నారు. కులం, ఆదాయ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తుదారులకు రెవెన్యూ అధికారులు చుక్కలు చూపిస్తున్నారని వాపోతున్నారు. ఇబ్బందులు పడుతున్న మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారని లబ్ధిదారులు మండిపడుతున్నారు. గడువు పెంచాలని డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వ స్పందించకపోవడం దురదృష్టకరమని పేర్కొంటున్నారు. లబ్ధిదారుల సంఖ్య తగ్గించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం షార్ట్ టైమ్ పెట్టిందని పలువురు విమర్శిస్తున్నారు.

పది రోజులు గడువు పెంచాలి

- ముక్కన్న, రజక వృత్తిదారుల సంఘం నాయకులు



జగనన్న చేదోడు పథకం కింద ఒకసారి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు మళ్లీ వివరాలు సమర్పించాలని షరత్తు పెట్టడం సమంజసం కాదు. రెండు రోజులు గడువు ఇచ్చి ఆదాయం, కులం, లేబర్ సర్టిఫికెట్ ఇవ్వాలంటే ఎలా సాధ్యపడుతుంది. పనులు వదులుకొని సచివాలయం, రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్న పట్టించుకునే వారే కరవయ్యారు. లబ్ధిదారులకు సహాయం రాకుండా చేయాలన్న దురుద్దేశంతోనే ప్రభుత్వం ఇలా వ్యవహరిస్తోంది. ప్రభుత్వం మరో 10 రోజులు జగనన్న చేదోడు కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలి. లేకపోతే ఆందోళన చేస్తాం.

ఉత్తమ సేవకు నిలయంగా గోనెగండ్ల

- ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్‌కు ఉత్తమ సేవా పత్రం

- తహశీల్దార్ వేణుగోపాల్‌కు వరుసగా మూడోసారి...

ప్రజాశక్తి - గోనెగండ్ల

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడంలో మండలం ఉత్తమ సేవలకు నిలయంగా మారింది. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండలం నుంచి ఇద్దరు ఉన్నతాధికారులతో పాటు మరో ఐదుగురు సిబ్బంది కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పత్రాలు అందుకున్నారు.

ఉత్తమ అధికారిగా ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్

ఎంపిడిఒగా ప్రవీణ్ కుమార్ 2019లో విధుల్లో చేరారు. అప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను మండలంలోని అన్ని శాఖల సిబ్బందితో సమన్వయం చేసుకొని ప్రజలకు అందజేస్తున్నారు. ఆయనను ఉత్తమ అధికారిగా గుర్తించి కలెక్టర్ కోటేశ్వరరావు చేతులమీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు. ఆయనతోపాటు ఉపాధి ఎపిఒ బుజ్జయ్య కూడా పురస్కారం అందుకున్నారు.

తహశీల్దార్ వేణుగోపాల్‌కు వరుసగా మూడోసారి

తహశీల్దార్ ఎ.వేణుగోపాల్ మూడోసారి ఉత్తమ సేవా పత్రం అందుకున్నారు. పేదలందరికీ ఇల్లు పథకం కింద ఇళ్ల స్థలాల పంపిణీ చేసినందుకు 2021లో మొదటిసారి, ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేను చేపట్టినందుకు 2022లో రెండోసారి, స్పందన రీసర్వే భూహక్కు పత్రాల పంపిణీకి మూడోసారి ఉత్తమ సేవా పత్రం అందుకున్నారు. రెవెన్యూ శాఖ నుంచి నెరుడుప్పల సీనియర్ విఆర్ఒ వేణుగోపాలరావు, పెద్దనేలటూరు విఆర్ఒ స్వరూప, హెచ్.కైరవాడి గ్రామ సర్వేయర్ వెంకటేష్, గాజులదిన్నె గ్రామ రెవెన్యూ సహాయకుడు రంగన్న ఉత్తమ సేవా పురస్కారాలను అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న తహశీల్దార్ వేణుగోపాల్



ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్

వాల్మీకి మహర్షి మహోన్నతమైన వ్యక్తి

- వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపనలో శ్రీనివాస్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

వాల్మీకి మహర్షి మహోన్నతమైన వ్యక్తి అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పెద్దకడుబూరు మండలం మురవణి గ్రామంలో శ్రీవాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపనకు తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డితో కలిసి హాజరయ్యారు. వారికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాల్మీకి మహర్షి గొప్ప మేధావి అని పేర్కొన్నారు. వాల్మీకులకు టిడిపి అండగా ఉంటుందని చెప్పారు. అనంతరం నాయకులను వాల్మీకి నాయకులు సన్మానించారు. టిడిపి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, మాలపల్లి చావిడి వెంకటేష్, మాధవరం కృష్ణమోహన్ రెడ్డి, చిన్నకడబూరు దశరథ రాముడు, మబ్బు అంజినయ్య, మురవణి నాయకులు లారీలు రంగన్న, సత్యన్నగౌడ్, చంటోడు, మధు, దస్తగిరి, నాగరాజు, చెన్నకేశవులు, వీరేష్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై పోరాటం

- ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప

ప్రజాశక్తి-కోసిగి రూరల్

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్‌ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం కోసిగిలోని నారాయణ డిగ్రీ కళాశాలలో ఎస్‌ఎఫ్ఐ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా వారు మాట్లాడారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. అక్షరాస్యతలో వెనుకబడిన కోసిగి మండలంలో విద్యా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్‌ఎఫ్ఐ మండల నూతన కమిటీని 16 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అభిషేక్, ప్రధాన కార్యదర్శిగా బి.రాజు, ఉపాధ్యక్షులు సునీల్, మరో 13 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గుమ్మం వద్దకే పశువైద్య సేవలు

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

- వైఎస్ఆర్ పశు సంచార వాహనం ప్రారంభం

ప్రజాశక్తి - ఆదోని

గుమ్మం వద్దకే పశువులకు వైద్య సేవలు అందించేందుకు డాక్టర్ వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవా వాహనాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని మదిరె గ్రామానికి కేటాయించిన సేవా వాహనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పశు పోషకులు పశుసంవర్ధక శాఖ టోల్ ఫ్రీ నెంబరు 1962కు ఫోన్ చేస్తే వెంటనే సంచార ఆరోగ్య సేవ వాహనం రైతు గుమ్మం ముందు ఉంటుందని తెలిపారు. వాహనంలో ప్రథమ చికిత్స, వ్యాధి నిర్ధారణ, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ, చిన్న తరహా శస్త్ర చికిత్సలతోపాటు కృత్రిమ గర్భధారణ తదితర సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇప్పటి వరకు ఆదోని డివిజన్‌లో 248 గ్రామాల్లో 3,477 పశువులకు వైద్య సేవలు అందించారన్నారు. సంచార పశు ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని ఆదోని డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పి.వెంకట రమణ రైతులను కోరారు. ఆదోని ఏరియా వెటర్నరీ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని పశువుల ఆస్పత్రి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన డాక్టర్ వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవా వాహనాన్ని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ప్రారంభించారు. అనంతరం వాహనాన్ని పరిశీలించి, సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంపిపి కేశన్న, పార్లపల్లి జయన్న పాల్గొన్నారు. **మంత్రాలయం :** ఎమ్మిగనూరు పట్టణంలోని భీమా నిలయంలో వైసిపి రాష్ట్ర యువజన విభాగం నాయకులు వై.ప్రదీప్ రెడ్డి వాహనాన్ని ప్రారంభించారు. వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, ఎడిఎ రాములు నాయక్ పాల్గొన్నారు.



ఆదోనిలో వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి



ఎమ్మిగనూరులో ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి



మంత్రాలయం...

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో... పెద్దనేలటూరు విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలోని పెద్దనేలటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని హేమలత రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ చూపినట్లు పాఠశాల పీడీ ఎస్.రసూల్‌బీ తెలిపారు. శుక్రవారం విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా రసూల్‌బీ మాట్లాడారు. ఇటీవల విజయనగరం జిల్లాలో జరిగిన అండర్-17 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో హేమలత రాణించడంతో జట్టు రన్నర్స్‌గా నిలిచినట్లు తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచి రాణించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపి జట్టు ద్వితీయ స్థానంలో నిలిచేందుకు కృషి చేసిన విద్యార్థిని హేమలతను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్న హుస్సేన్, ఉపాధ్యాయులు రమేష్, రవికుమార్, బషీర్, నాగముణీంధ్ర, చంద్రశేఖర్, రాజేశ్వరి పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సచివాలయాల ముందు వ్యకాస ఆందోళన

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఉపాధి కూలీలు చేసిన పనికి సంబంధించి సుమారు 8 వారాల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వేతనాలను చెల్లించాలని వ్యకాస నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం వ్యకాస ఆధ్వర్యంలో గనేకల్, దొడ్డనకేరి గ్రామ సచివాలయం ముందు ఆందోళన చేపట్టి, సచివాలయ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కె.లింగన్న మాట్లాడారు. చేసిన పనికి వేతనాలు ఇవ్వకపోతే వలసలు ఎలా ఆగుతాయని ప్రశ్నించారు. 'వలసలు వెళ్లకండి. ఇక్కడే పనులు చూపిస్తాం' అంటూ ఓ వైపు ప్రభుత్వం, అధికారులు చెబుతున్నారని సకాలంలో వేతనాలు ఇవ్వడానికి చేతులు రావడం లేదని మండిపడ్డారు. అలాగే పని చేసేందుకు సమయం 5 గంటలు అవుతుందని, వేతనం మాత్రం రూ.200 మించి రావడం లేదన్నారు. ఉపాధి వేతనం రూ.600లకు పెంచాలని డిమాండ్ చేశారు. వంద రోజులు పూర్తయిన కుటుంబాలు గత్యంతరం లేని పరిస్థితిలో వలస వెళ్లాల్సి వస్తోందని, ఉపాధి పని దినాలు 200 రోజులకు పెంచాలని కోరారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఉపాధి వేతనాలను అందజేయాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. వ్యకాస మండల అధ్యక్షులు రంగన్న, మండల కమిటీ సభ్యులు గోవిందు, ఈరన్న, స్థానిక నాయకులు కర్ణ, వై.ఆంజనేయ, వై.ఉసేని, కె.ఆంజనేయ, కె.సోమయ్య పాల్గొన్నారు.

ఉద్యోగాల్లేకనే వలసలు...

- టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ

-పాదయాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు



ఆదోనిలో టెంకాయ కొట్టి పూజలు చేస్తున్న టిడిపి నాయకులు




ఆదోనిలో సంఘీభావ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



ఆస్పరిలో పూజలు నిర్వహిస్తున్న తెలుగు యువత నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

చదువుకున్న యువతకు ఉద్యోగాల్లేక వేరే రాష్ట్రాలకు వలస వెళ్తున్నారని టిడిపి నాయకులు పేర్కొన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన 'యువగళం పాదయాత్ర' దిగ్విజయంగా సాగాలని ఆకాంక్షించారు. శుక్రవారం పట్టణంలోని విక్టోరియా పేటలో వెలసిన శ్రీసీతరామ దేవాలయంలో టిడిపి సీనియర్ నాయకులు, కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నారాయణపురం షేక్షావలీ, టిఎన్‌టియుసి రాష్ట్ర మాజీ కార్యదర్శి షేక్షావలీ, తిక్కన్న, సాధిక్, వలీ, ఎమ్‌డి హుస్సేన్, ఫక్కీరప్ప, జగదీష్, తిక్కన్న, బసవరాజు, రమేష్, శివయ్య స్వామి, శ్రీనివాసులు, అంజి, బసాపురం పరమేష్, బడే సాహెబ్, భారత్, సలకలకొండ రామకృష్ణ, శ్రీనివాసులు పాల్గొన్నారు. అలాగే టిడిపి ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు పిలుపు మేరకు టిడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, సిద్ధార్థ నాయుడు, రంగస్వామి నాయుడు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని చందా సాహెబ్ దర్గా, అభయ ఆంజనేయ స్వామి దేవాలయం, సిఎస్ఐ చర్చిలో పూజలు నిర్వహించారు. అంతకుముందు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి, అక్కడి నుంచి ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. నాయకులు, మాజీ కౌన్సిలర్ రంగన్న, వెంకటేష్, బాబు నాయుడు, అప్సర్ బాష, అల్తాఫ్ హుస్సేన్, నందమూరి అభిమానులు సజ్జాత్ హుస్సేన్, చాంద్ బాష, రాజు, సుబ్బు, శివప్ప, ఈరన్న, వలమన్న, లక్ష్మన్న, మధిర వీరేష్, గనేకల్ విరుపాక్షి, షణ్ముఖ పాల్గొన్నారు. **ఆస్పరి** అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి తెలుగు యువత ఆధ్వర్యంలో నివాళులర్పించారు. రామతీర్థం కొండల్లో వెలసిన శ్రీపంచముఖి గాయత్రీ మాత దేవాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. తెలుగు యువత మండల అధ్యక్షులు రాఘవేంద్ర, తెలుగు యువత అధికార ప్రతినిధి రాజ్ కుమార్, హనుమంతు రెడ్డి, ప్రభాకర్, నాగేంద్ర, లక్ష్మన్న, రంగస్వామి, తెలుగు యువత నాయకులు వీరేష్, యుగంధర్, మహబూబ్ బాషా, రంగన్న, మారేష్, ఓబులేసు, నరేష్, ఆనంద్, సోము, రాఘవేంద్ర పాల్గొన్నారు. **కౌతాళం** మండలంలోని శ్రీజగద్గురు ఖాదర్ లింగ స్వామి దర్గాలో టిడిపి సీనియర్ నాయకులు, మండల కన్వీనర్ ఉల్లిగయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 101 టెంకాయలు కొట్టారు. టిడిపి యువ నేత రఘుప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సుంకులమ్మ అవ్వ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాదయాత్రకు మద్దతుగా ర్యాలీ చేపట్టారు. టిడిపి రాష్ట్ర నాయకులు నారాయణ, నెట్టప్ప, జిల్లా నాయకులు నరసప్ప, విష్ణువర్ధన్ రెడ్డి, భాస్కర్, సోమశేఖర్ నాయుడు, నాగరాజు, సురేంద్ర, పట్టణ నాయకులు చంద్రశేఖర్, మహేష్, శివ, ముద్దురంగ, మసాల జగన్, రంగయ్య, రామాంజనేయులు, లక్ష్మిపతి, హనుమప్ప పాల్గొన్నారు.



కౌతాళం దర్గాలో పూజలు నిర్వహిస్తున్న నాయకులు



కోసిగిలో మాట్లాడుతున్న టిడిపి బీసీ నాయకులు



ఆలూరులో పూజలు నిర్వహిస్తున్న నాయకులు

మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ, వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, టిడిపి మైనార్టీ నాయకులు సౌదీ రావూఫ్, బసాపురం రామస్వామి, సాంబగల్ ఫక్రుద్దీన్, బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, వడ్డేమాన్ గోపాల్ పూజలను పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడారు. జగన్ అనే రావణాసుర పాలనను రాష్ట్రం నుంచి పారదోలి, చంద్రబాబు శ్రీరామచంద్ర పాలన మళ్లీ రావాలని కోరుకున్నట్లు తెలిపారు. యువతను చైతన్యం చేయడానికి యువగళం పేరుతో పాదయాత్ర కొనసాగుతుందన్నారు. పాదయాత్ర దిగ్విజయంగా జరగాలని సీతారామ దేవాలయంలో 101 టెంకాయలు కొట్టామని తెలిపారు. ఆదోని మాజీ ఎంపిపి మురళీ, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, సోమశేఖర్ రెడ్డి, దేశాయ్ నరసింహ మూర్తి, నీలకంఠ రెడ్డి, దర్గా మౌలా, గోవిందు, కృష్ణ, ముక్కన్న, బుడదొడ్డి పాల్గొన్నారు.

కోసిగి రూరల్ రేణుక ఎల్లమాంబ ఆవరణలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి గుడి వద్ద 101 టెంకాయలు కొట్టారు. టిడిపి జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు బీసీ నాయకులు ముత్తురెడ్డి, టౌన్ అధ్యక్షులు నర్సిరెడ్డి, పల్లెపాడు సర్పంచి రాజేంద్ర నాయుడు, జుమాలదిన్నె ఎంపిటిసి హనుమంతు, పులుసు శివన్న, రణ తిక్కన్న, పోతుల తిక్కన్న, పోతుల వీరారెడ్డి, గాలెం వీరేష్, నారాయణ, కొండగేని కోసిగయ్య, వీరేష్, బాపులదొడ్డి హనుమంతు, బాపులదొడ్డి నరసింహులు, సొట్టయ్య, పరసాగేరి గణపతి, కొరివి తిక్కారెడ్డి పాల్గొన్నారు. **ఆలూరు** ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు

ప్రజాశక్తి
శనివారం 28 జనవరి 2023 5 నంద్యాల





పనులను పరిశీలిస్తున్న ఇఒ లవన్న

మఠానికే సంపూర్ణ అధికారం

అహోబిలం మఠం నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

ప్రజాశక్తి, ఆళ్లగడ్డ

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం మఠం కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. అహోబిల దేవస్థానం నిర్వాహణపై అహోబిలం మఠానికే సంపూర్ణ అధికారాలు ఉంటాయని సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారం తీర్పునిచ్చింది. అహోబిల మఠం సాధారణ కార్యకలాపాలతో ప్రభుత్వానికి సంబంధం లేదని ధర్మాసనం సమర్ధించింది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... అహోబిలం క్షేత్ర పరిధిలో పూర్తి కార్యకలాపాలు, వాటి నిర్వహణ, అహోబిలం మఠానికే పూర్తి అధికారమని దేవాదాయ, ధర్మాదాయ శాఖ వారికి ఎలాంటి సంబంధం లేదని, ఇఒ నియామకం చట్ట విరుద్ధమని మఠానికే పూర్తి అధికారాలు ఉంటాయని 2019 ఏప్రిల్ నెలలో అహోబిలం మఠం హైకోర్టులో



అహోబిలం ఆలయం

పిటిషన్ దాఖలు చేసింది. అహోబిలం గ్రామానికి చెందిన సేతురామన్ అనే భక్తుడు 2020 సెప్టెంబర్ నెలలో అహోబిల క్షేత్రం నిర్వహణ అహోబిలం మఠానికే ఉంటుందని పూర్తి వివరాలతో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 2021 డిసెంబర్ నెలలో అహోబిలం మఠం దాఖలు చేసిన పిటిషన్, సేతురామన్ దాఖలు చేసిన పిటిషన్‌ను కలిపి హైకోర్టు విచారణ చేపట్టింది. పది నెలల విచారణ అనంతరం 2022 అక్టోబర్ 13న అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మఠానిదేనని హైకోర్టు తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ అహోబిలం ఇఒ 2023 జనవరి 4న సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. 23 రోజుల తర్వాత శుక్రవారం సుప్రీంకోర్టు రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్ధిస్తూ ప్రభుత్వ పిటిషన్‌ను తోసిపుచ్చింది. సుప్రీంకోర్టు తీర్పుతో ఇక అహోబిల క్షేత్రం, ఆలయాల నిర్వహణ, బాధ్యత మఠానికే దక్కినట్లు స్పష్టం అవుతుంది. సుప్రీంకోర్టు తీర్పుతో అహోబిల క్షేత్రం పరిధిలోని ఆలయాల నిర్వహణ, అభివృద్ధి బాధ్యత మఠం అనగా అహోబిలం మఠం పీఠాధిపతి కే పూర్తి అధికారాలు ఉంటాయని సుప్రీంకోర్టు తీర్పుతో స్పష్టమవుతుంది.

పాతాళగంగలో మహా శివరాత్రి ఏర్పాట్లను ఇఒ పరిశీలన

ప్రజాశక్తి - శ్రీశైలం

మహాశివరాత్రి ఏర్పాట్లలో భాగంగా పాతాళంగాలో చేస్తున్న ఏర్పాట్లను దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న శుక్రవారం పరిశీలించారు. ఇందులో భాగంగా పాతాళగంగా మెట్ల మార్గాన్ని, బార్కేడింగ్, జల్లు స్నానం, మహిళలకు దుస్తులు మార్చుకునే గదులు మొదలైన వాటిని సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ పాతాళ గంగలో నీటిమట్టాన్ని అనుకూలంగా అనుసరించి అవసరమైన చోట్ల ధృఢంగా బార్కెట్లు ఏర్పాటు చేయాలన్నారు. రక్షణ కవచం ఏర్పాటు చేయాలన్నారు. పాతాళ గంగలో ఆచరించవలసిన నియమ నిబంధనలు సూచనలు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని శ్రీశైల ప్రభ విభాగాన్ని ఆదేశించారు. అనంతరం గంగాభవాని స్థాన ఘట్టాలను పరిశీలించి అధిక సంఖ్యలో భక్తులు స్నానాలు ఆచరించే విధంగా ముఖ్యంగా బ్రహ్మోత్సవాలలో అధిక సంఖ్యలో శివదీక్ష స్వాములు స్నానా ఆచరించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అధిక సంఖ్యలో స్థాన గంగా భవానిఘట్టాల్లో అధిక సంఖ్యలో కుళాయిలను ఏర్పాటు చేసి భక్తులు అధిక సంఖ్యలో స్నానాలు ఆచరించే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ దీపాలను సుందరీకరణను పెంచాలన్నారు.

ఫిర్యాదు దారులతో మర్యాదగా ఉండాలి

ఉయ్యాలవాడ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్‌పి

ప్రజాశక్తి-ఉయ్యాలవాడ

స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని నంద్యాల ఎస్‌పి కె.రఘువీర్‌రెడ్డి పోలీసులకు సూచించారు. ఉయ్యాలవాడ పోలీస్ స్టేషన్‌ను ఎస్‌పి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఫిర్యాదుదారులకు చట్టపరిధిలో సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. విచారణలో ఉన్న పాత పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నాటుసారా, అక్రమ మద్యం, ఇసుక అక్రమ రవాణా, అరికట్టాలని ఆదేశించారు. క్రైమ్ అగెనెస్ట్ ఉమన్ కేసులకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు వచ్చిన యెడల సత్వరమే స్పందించాలని ,మహిళల అదృశ్యం కేసులు పరిశీలించి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వారి ఆచూకీ త్వరగా కనుగొని సంబంధించిన వారికి అప్పగించాలని



పట్టుబడిన వాహనాలను పరిశీలిస్తున్న నంద్యాల ఎస్పీ రఘువీర్ రెడ్డి

ఆదేశించారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ ప్రత్యేకంగా రూపొందించిన 'దిశ' యాప్ పై అవగాహన కల్పించి డౌన్‌లోడ్ చేసుకోవడంతో పాటు రిజిస్టర్డ్ యూజర్‌గా నమోదు చేసుకునేలా వారిలో చైతన్యం తీసుకువచ్చేందుకు కషుషి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌లో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను పరిశీలించి సంబంధిత అధికారుల అనుమతి తీసుకొని త్వరగా డిస్పోజల్ చేయాలని ఆదేశించారు. రాత్రి వేళలో గస్తీ నిర్వహించి ఎలాంటి దొంగతనాలు (ప్రాపర్టీ అఫెన్సులు) జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించి ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని పట్టణంలో వాహనదారులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. సైబర్ నేరాలు ప్రస్తుత కాలంలో విస్తృతంగా జరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి ఉంచాలని ఫిర్యాదుదారులు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పితో పాటు ఆళ్లగడ్డ డిఎస్‌పి సుధాకర్‌రెడ్డి, ఆళ్లగడ్డ రురల్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్‌పి సిసి ఫయాజ్ బాష పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న చలసాని శ్రీనివాస్, డివైఎఫ్ఐ నేతలు

డివైఎఫ్‌ఐ క్యాలెండరు ఆవిష్కరణ

ప్రజాశక్తి - నంద్యాల

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) క్యాలెండరును ప్రత్యేక హోదా విభజన హామీలు సాధన కమిటీ అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చలసాని శ్రీనివాస్ డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జాన్సన్, శివారెడ్డి, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, డివైఎఫ్ఐ మాజీ అధ్యక్షులు క్రాంతి కుమార్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు లక్ష్మణ్, శివ, నిరంజన్ తదితరులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని ఐదేళ్లు కాదు పదేళ్లు ఇస్తామని చెప్పి ప్రత్యేక ప్యాకేజీ కూడా ఇస్తామని హామీలు ఇచ్చి ఇప్పుడు ఏ మాత్రం పట్టినట్టు ప్రవర్తించడం దుర్మార్గమని అన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు చేయాలని సమరయాత్రను నిర్వహిస్తున్నామని బిజెపి ప్రభుత్వం ఎప్పటికైనా ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరుతున్నామని అన్నారు. అదేవిధంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని కడపలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు వినీత్, సాయి, మధు, బాలకృష్ణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే వైసిపిని గెలిపిస్తాయి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పాణ్యం

వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తిరిగి తమ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెస్తాయని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాణ్యంలో గడప గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్ళి లబ్ధి దారులతో మాట మంతి నిర్వహించారు. లబ్ధిదారులు ప్రభుత్వ పనితీరు పట్ల సానుకూల ధృక్పథంతో ఉన్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లవి, ఎంపిపి హుస్సేన్ బీ, వైసిపి నాయకులు సూర్య నారాయణ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, చందమామ బాబు, పాలం చంద్ర శేఖర్ రెడ్డి, జాకీర్ హుస్సేన్,అధికారులు దస్తగిరి పాల్గొన్నారు.



పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఆర్థర్

నందికొట్కూర్ : నందికొట్కూరు పట్టణంలోని మున్సిపాలిటీ రెండో వార్డులో గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆర్థర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పథకాల రూపంగా ఎంత డబ్బులు వచ్చిందో ఎమ్మెల్యే చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమిక్ డైరెక్టర్ అబ్దుల్ సుకుర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్ల రబ్బాని, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉషనయ్య, తాసిల్దార్ రాజశేఖర్ బాబు, మున్సిపల్ కమిషనర్ పి కిషోర్, దేశెట్టి శ్రీనివాసులు, వైసీపీ నాయకులు రిటైర్డ్ పోలీస్ అధికారి జాన్, తమ్మడపల్లి విక్టర్, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వనజ, బిజినవేముల మహేష్, ప్రవీణు, ముజీబ్, రహంతుల్లా, ఇనా తుల్లా, రియాజ్, భాస్కర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

డోన్ : అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. శుక్రవారం డోన్ పట్టణంలోని 13 సచివాలయ పరిధిలో 23 వార్డు నందు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే వైసీపీ ధ్యేయమని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో ప్రతి ఒక్క లబ్ధిదారునికి నేరుగా అకౌంట్‌లోకి పథకాలు అందించడం జరుగుతుందన్నారు. వార్డులో ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయని నేరుగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు.వార్డుల్లోనూ ప్రజలు సమస్యలను తమ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తున్నామన్నారు. సచివాలయంలో సిబ్బంది పనితీరు వాలంటీర్ ల పనితీరు ఎలా ఉందని ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. వార్డులలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు టిఇ. దినేష్ గౌడ్,మహేశ్వరరెడ్డి,శరత్ బాబు, నాగేంద్ర,ఆర్ట్ రమణ,హరినాథ్ రెడ్డి,సుంకన్న, నాయకులు పోస్ట్ ప్రసాద్, రైల్వే నాయుడు, రమణ, డంకేష్ సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

29న జిల్లాలో వన్ మ్యాన్ కమిషన్ పర్యటన

ప్రజాశక్తి,నంద్యాల కలెక్టరేట్

బెంట ఒరియా, బోయ, వాల్మీకుల సమస్యల అధ్యయనంతో పాటు వారితో సమావేశమై వినతిపత్రాలను స్వీకరించేందుకు రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఐ.శామ్యూల్ ఆనంద్ కుమార్ నేతృత్వంలో వన్ మ్యాన్ కమిషన్ ఈ నెల 29 తేదీన జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జీలాని సమూన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 29న ఉదయం 9.30 గంటలకు ప్యాపిలి మండలం బోయవండ్లపల్లి గ్రామము, మధ్యాహ్నం 11.30 గంటల నుండి 01.00 గంట వరకు డోన్ మండలంలో మానేరోడ్డి, సంగిరాయనిపురం, చానుగొండ్ల, ధర్మవరం గ్రామాల ప్రజలతో సమావేశమై, సామాజిక ఆర్థిక సర్వే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా బోయ, వాల్మీకులకు చెందిన సమస్యలపై సంబంధిత వర్గాల నుండి వినతిపత్రాలను స్వీకరిస్తారు. నాయకులు, సంఘాలు, ప్రజాప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని తమ సమస్యలపై వన్ మ్యాన్ కమిషన్‌కు వినతిపత్రాలను సమర్పించవచ్చునని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో మధుసూదనరెడ్డి

పక్కా గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి : ఎంపిడిఒ


ప్రజాశక్తి - రుద్రవరం

పక్కా గృహ నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతం చేయాలని ఎంపీడీవో మధుసూదనరెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని మందలూరు గ్రామ సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భం గా సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, విధులకు హాజరు కాని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో ఎప్పటికప్పుడు తాగునీరు సమస్య లేకుండా చూడాలని పారిశుధ్య పనులను చేపట్టాలన్నారు. ఇంటి పన్నులు త్వరగా వసూలు చేయాలన్నారు. గ్రామానికి మంజూరైన పక్క గృహ నిర్మాణాలను వీలైనంత త్వరగా నిర్మాణాలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు గృహ నిర్మాణ పై అవగాహన కల్పించారు. ఆయన వెంట పి ,ఆర్,ఏఈ ,వెంకట రాముడు, హౌసింగ్ ఏఈ నాగరాజు, వీఆర్వో ఫక్రుద్దీన్, కార్యదర్శి నరేష్, వర్క్ ఇన్స్పెక్టర్ ఆనంద్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులు వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామాల్లో ఉన్న విద్యార్థులు వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకొని తల్లిదండ్రులకు వివరించాలని ఆత్మకూర్ టిబి యూనిట్ సూపర్వైజర్ రవికుమార్ తెలిపారు. శుక్రవారం కొత్తపల్లి మండలం శివపురం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గోకవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో క్షయవ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రతిఒక్కరూ వ్యాధుల పట్ల జాగ్రత్త తీసుకోవాలన్నారు. 15 రోజులకు మించి దగ్గు, జ్వరము, ఆకలి మందగించడం,బరువు తగ్గడం లాంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రత్నకుమారి,హెల్త్ అసిస్టెంట్ నాగమ్మ, ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సుపర్వైజర్ రవికుమార్

సేవలకు ఉత్తమ పురస్కారాలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఉత్తమ సేవలందించినందుకు ప్రతిఫలంగా తనకు మొత్తం సేవా అవార్డు లభించిందని మార్కెటింగ్ ఏడి అబ్దుల్ రహమాన్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చేస్తున్న సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ గణతంత్ర దినోత్సవం రోజున ఉత్తమ అవార్డు ప్రశంస పత్రం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. బాధ్యత మరింత పెరిగిందని మార్కెటింగ్‌లో మరింత సేవలు అందించేందుకు ప్రోత్సాహాన్ని ఇచ్చేలా ఉంటుందన్నారు.



కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకుంటున్న ఏడి రెహమాన్

కొత్తపల్లి: మండల కేంద్రమైన కొత్తపల్లిలో వెలుగు కార్యాలయంలో ఏపిఎంగా పనిచేస్తున్న పుల్లయ్య ఉత్తమ ప్రతిభ అవార్డును అందుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నంద్యాల జిల్లా కలెక్టర్ మనిజీర్ జిలాని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (వెలుగు) ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి ఎస్పీ రఘువీరారెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ అవార్డు గ్రహీత పుల్లయ్య మాట్లాడుతూ వెలుగు ప్రభుత్వం నుంచి వస్తున్న సంక్షేమ పథకాలను పొదుపు మహిళలకు సకాలంలో అందించడంతోపాటు సేవలు గుర్తించి ప్రశంసా పత్రం అందజేశారన్నారు. అనంతరం వినియోగదారుల రక్షణ మండలి మండల అధ్యక్షులు బొల్లు ప్రసాద్ బాబు యాదవ్ మాట్లాడుతూ కొత్తపల్లి మండలంలో ఏపీఎంగా పనిచేస్తున్న పుల్లయ్య ఎల్లప్పుడు పొదుపు మహిళలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం నుంచి వస్తున్న సంక్షేమ పథకాలతో పాటు బ్యాంకు లింకేజీ శ్రీనిధి రుణాలు, పొదుపు రుణాలు, మొండి బకాయిలను వసూలు చేయడంలో చాకచక్యంగా వ్యవహరించే వారన్నారు. జిల్లా అధికారులు పుల్లయ్య సేవలు గుర్తించి ఉత్తమ ఏరియా కోఆర్డినేటర్ అవార్డు గ్రహీతగా ఎంపిక చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఉత్తమ ఏరియా కోఆర్డినేటర్ గా ఎంపికైనందుకు పలువురు అభినందనలు తెలియజేశారు. తరువాయి6లో..



అవార్డు అందుకుంటున్న ఏపీఎం పుల్లయ్య

మంచి మార్కులతో ఉన్నత శిఖరాలకు

- ఎమ్మెల్సీ ఇషాక్ బాషా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అత్యుత్తమ మార్కులు సాధించి జిల్లాకు మంచిపేరు తేవాలని, ఉన్నత శిఖరాలకు విద్యార్థులు ఎదగాలని ఎమ్మెల్సీ ఇసాక్ బాషా అన్నారు. శుక్రవారం రావుస్ జూనియర్ కళాశాల నందు ఏర్పాటు చేసిన అభినందన సభలో జూనియర్ ఇంటర్ నందు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్సీ ఇషాక్ బాషా చేతుల మీదుగా మెమోంటోలు అందజేశారు. ఎంపీసీ విభాగము నందు 470 మార్కులు గాను 466 మార్కులు సాధించిన డి .సిద్దిని షర్మి, ఎస్ మదీనా 465 మార్కులు, బి రాణి ఇంద్ర 465 మార్కులు, సాయి అశ్విత 464, తహసిన్ 464, హర్షవర్ధన్ 464 మార్కులతో పాటు 460 మార్కులపైన 22 మంది సాధించడము నంద్యాల జిల్లాకు గర్వకారణమ న్నారు. అలాగే బైపిసి విభాగము నందు 440 మార్కుకు గాను ఎం దివ్య మంజుల 434 మార్కులు, చందన 432 మార్కులతో



విద్యార్థులకు మెమోంట్లు అందజేస్తున్న ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, కరస్పాండెంట్ అప్పారావు

పాటు 430 పైన 8 మంది సాధించగా సిఇసి విభాగము నందు 500 మార్కులు గాను 477 మార్కులు, ఎంఈసి విభాగమునందు 500 గాను 462 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇషాక్ బాషా మాట్లాడుతూ రావుస్ కళాశాల విద్యార్థులు ఈ సంవత్సరమే కాదు ప్రతి సంవత్సరము కూడా మంచి మార్కులు సాధిస్తూ నంద్యాలకు మంచి పేరు ప్రతిష్టలు తెస్తున్నారని కొనియాడారు. అంతేకాకుండా అప్పారావు తన క్లాస్మేట్ అని చదివేటప్పుడు నుంచి తాను ఆయనను గమనిస్తున్నానని రాయలసీమ వెనుకబడిన ప్రాంతమని నంద్యాలలో విద్యాసంస్థలు నెలకొల్పాలని నాతో అంటూ ఉండేవాడని గత రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఏఎంవి అప్పారావు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి సేవా భావముతో నంద్యాల నందు విద్యాసంస్థల నడుపుతున్నానని ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ విద్యార్థుల విషయంలో రాజీ పడలేద న్నారు. ప్రతి సంవత్సరము ఇంటర్మీడియట్ మార్కులతో పాటు జెఈఈ మెడికల్ సీట్లు సాధిస్తున్నట్లు తెలిపారు. అతి తక్కువ ఫీజుతో రాయలసీమ లో జెఈఈ మెడికల్ కోచింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నంద్యాల జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రోడ్డ సుంకయ్య, సంగమేశ్వరయ్య, జగదీశ్వరరావు, నారాయణస్వామి, విద్యార్థులు తల్లిదండ్రులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎలక్ట్రీషన్ డే వేడుకలు

ప్రజాశక్తి - ప్యాపిలి

పట్టణంలో సిఐటియు కార్యాలయం నందు ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ పాలెం. శ్రీనివాసులు అధ్యక్షతన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ప్యాపిలి మండలం అధ్యక్షులు పోదొడ్డి. రామాంజనేయులు మాట్లాడుతూ ప్రపంచానికి వెలుగును ఇచ్చిన మహనీయుడు థామస్ అల్వా ఎడిసన్ అని అన్నారు. ఎలక్ట్రీషన్స్ అందరూ కూడా పూర్తి భద్రతో జగర్తలు వహించి మీ కుటుంబనికి రక్షణగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఇలియాజ్, నాగేంద్ర,చంద్ర, విజయ్, రవి,జాఫర్, శ్రీనివాసులు,అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎలక్ట్రీషియన్ యూనియన్ నాయకులు

హాస్టల్లో ఉండటం ఇష్టం లేకనే విద్యార్థినిలు పారిపోయారు : ప్రిన్సిపల్

ప్రజాశక్తి - రుద్రవరం

మండల కేంద్రం రుద్రవరంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న 8,9వ తరగతి విద్యార్థినిలకు హాస్టల్లో ఉండటం ఇష్టం లేకనే పారిపోయారని ప్రిన్సిపల్ లక్ష్మీదేవి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ హాస్టల్లో ఉంటున్న చందన, చాందిని విద్యార్థినిలు సిబ్బందితో ఎటువంటి అనుమతి తీసుకోకుండా గుట్టు చప్పుడు కాకుండా హాస్టల్ నుంచి పారిపోయి పక్కనే ఉన్న ఉన్నత పాఠశాలలో దాకున్నారన్నారు. వీరి కోసం వెతకగా పాఠశాలలో కనిపించా రన్నారు. ఇద్దరు విద్యార్థులను జిసి డివో అధికారి సువర్చల సమక్షంలో వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని ప్రిన్సిపల్ తెలిపారు.



విద్యార్థులను వారి తల్లిదండ్రులకు అప్పగిస్తున్న ప్రిన్సిపల్ లక్ష్మీదేవి



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

35 కుటుంబాలు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో కొలిమిగుండ్ల మండలం కోటపాడు గ్రామానికి చెందిన 35 కుటుంబాలు టిడిపిని వీడి వైసిపిలో చేరాయి. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో టిడిపికి చెందిన చిన్న వెంకట రమణయ్య,శ్రీనివాసులు,పెద్ద దస్తగిరి, వెంకటేశ్వర్లు,విక్రమ్, తదితరులు వైసిపిలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో వచ్చిన తర్వాత పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిడిప్టిని వీడి వైసిపిలోకి రావడం జరిగిందని తెలిపారు. 35 కుటుంబాలను పార్టీలో చేరడానికి కృషి చేసిన కోటపాడు గ్రామ వైసిపి నాయకులు రామగోపాల్ యాదవ్‌ను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కోటపాడు వైసిపి నాయకులు రామ గోపాల్ యాదవ్, కృష్ణయ్య, ఓబులేసు యాదవ్, ప్రసాద్,రామన్న పాల్గొన్నారు.


నంద్యాల మున్సిపల్ టౌన్ ప్లానింగ్ లో ఏసీబీ దాడులు

మున్సిపల్ కార్యాలయంలో ఎసిబి దాడులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల మున్సిపల్ కార్యాలయ టౌన్ ప్లానింగ్ విభాగంలో శుక్రవారం సాయంత్రం ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడులు చేపట్టారు. డిఎస్పి శివనారాయణ స్వామి ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ సెక్షన్లో తనిఖీలు చేస్తూ అధికారులను విచారిస్తున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి శివనారాయణ స్వామి మీడియాతో మాట్లాడుతూ ఏసీబీ ఫోన్ నెంబర్ టోల్ ఫ్రీ నెంబర్ కు రాబడిన ఫిర్యాదు మేరకు పట్టణ ప్రణాళిక విభాగంలో భవనాల అనుమతులు, రెగ్యులరైజేషన్‌లలో అవినీతి, లంచాలకు పాల్పడు తున్నారనే ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు చేస్తున్నామని, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ సెక్షన్‌లలో తనిఖీలు చేపడతామన్నారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచాలు అడిగితే 14400 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఆయన ప్రజలకు సూచించారు. డిఎస్పితో పాటు ఇన్ స్పెక్టర్లు కృష్ణారెడ్డి, ఇంతియాజ్ బాషా, విశ్వనాథ్, కృష్ణయ్య సిబ్బంది పాల్గొన్నారు.



అంగన్వాడి సేవలను వినియోగించుకోండి : సిడిపిఒ

ప్రజాశక్తి - బేతంచెర్ల

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అందిస్తున్న అంగన్వాడి సెంటర్ల సేవలను బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలు, తదితరులు వినియోగించుకో వాలని బనగానపల్లె సిడిపిఒ ఉమామహేశ్వరమ్మ అన్నారు. శుక్రవారం బేతంచెర్ల మండలంలోని బుగ్గానపల్లి, సిమెంట్ నగర్ బేతంచెర్లలో గల అంగన్వాడి సెంటర్లను స్థానిక సూపర్వైజర్ ప్రవల్లికతో కలిసి ఆయా అంగన్వాడి సెంటర్లలో లబ్ధిదారులకు ఫుడ్ పంపిణీ గుడ్లు పంపిణీ, సంపద రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిడిపిఒ ఉమామహేశ్వరమ్మ సూపర్వైజర్ ప్రవల్లిక మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో విధులు నిర్వహి స్తున్న అంగన్వాడీ టీచర్ ఆయాలు డ్రెస్ కోడ్ పాటించి పిల్లలకు గుడ్లు, పౌష్టికారమైన ఆహారము సకాలంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జి సేబారాణి, సరస్వతి, ఎన్కే నాగలక్ష్మి, అంజలి, లక్ష్మీ, మహాలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా సుబ్రమణ్య షష్టి వేడుకలు

ప్రజాశక్తి - పాణ్యం

మండలంలోని ప్రముఖ శైవక్షేత్రంలో శ్రీకొత్తూరు సుబ్రరాయుడు స్వామి షష్టి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నారయణ స్వామి శర్మ, సురేష్ శర్మ, కిట్టయ్య శర్మ, ఈఓ రామకృష్ణ, సిబ్బంది సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా పట్టని అధికారులు : సిపిఎం

ప్రజాశక్తి-డోన్

జిల్లా కలెక్టర్ చెప్పిన స్థానిక అధికారులు స్పందించడం లేదని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యలయంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ డోన్ పట్టణంలో ప్రభుత్వ అధికారులు, పట్టణానికి సంబందించిన సమస్యలను ఈనెల 9వ తేదీన స్పందనలో జిల్లా కలెక్టర్‌కి రాత పూర్వకంగా ఫిర్యాదు చేయగా జిల్లా కలెక్టర్ డోన్ తహసీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడి, తహశీల్దార్‌కు బదిలీ చేసి పంపారు. నాడు జిల్లా కలెక్టర్ చెప్పినప్పుడు తహశీల్దార్ స్పందించి తరువాత విషయం గాలికొదిలేసాడని సిపిఎం డోన్ మండలం కార్యదర్శి కోయలకొండ నాగరాజు, పట్టణ కార్యదర్శి నక్కిశ్రీకాంత్,అబ్దుల్ రహిమాన్ లు పేర్కొన్నారు. డోన్ పట్టణం, మండలంలో రెవిన్యూకు సంబందించిన స్పందన ఫిర్యాదులు అనేకం ఉన్నాయని, ఆ ఫిర్యాదులపై పట్టణంలో గ్రామాలలో రైతులతో ఎలాంటి విచారణ



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

చేయకుండా, రియల్ ఎస్టేట్ వాళ్ళతో రెవిన్యూ అధికారులు కుమ్మక్కయి విషయం పరిష్కారం అయ్యినట్టుగా పిర్యాదు దారునికి తెలియకుండా రిపోర్ట్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం భూములు, వంక పోరంబోకు, ఈత తోపు, దేవుని మన్యాలు, వక్స్ బోర్డు, తదితర భూమి డోన్ ప్రాంతంలో ఉండేదని, నేడు ఆ భూములల్లో రెవిన్యూ రికార్థులల్లో వ్యక్తుల పేర్లు నమోదు కావడం చూస్తుంటే అధికారులు ఎంత దారుణంగా ఉన్నారో అర్థం అవుతుందని అన్నారు. రెవిన్యూ అధికారుల తీరు మార్చుకొని రైతులకు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో స్పందనలో ఫిర్యాదు చేసిన రైతులతో ఉద్యమం చేస్తామని అయన హెచ్చరించారు.

ఘనంగా శ్రీకృష్ణ దేవరాయల జయంతి

పజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలో శ్రీకృష్ణ దేవరాయల జయంతిని ఆళ్ళగడ్డ బలిజ సంఘం నాయకులు శెట్టి విజయ్ కుమార్, నల్లగట్ల బాలుడు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నాలుగురోడ్ల సర్కిల్ నుండి భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం శ్రీ క్రిష్ణ దేవరాయలు విగ్రహానికి పూల మాలలు వేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బలిజ సంఘం నాయకులు మాట్లాడుతూ రాయలు దక్షిణ భారతదేశం మొత్తాన్ని పరిపాలించి, గొలుసు కట్టు కాలువల నిర్మాణం చెరువుల పూడిక తీత ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చిన మహెూన్నత వ్యక్తి శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు. రాయలు వారి పరిపాలన కాలంలో రత్నాలు రాశులుగా పోసి అమ్మిన ఘన చరిత్ర ఉందన్నారు. బలిజలు రాజకియంగ, ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అభిమన్యుడు, పోలా గురుమూర్తి, గూడూరు సంజీవ రాయుడు, రామిశెట్టి వీరభద్రుడు, మైలేరి మల్లయ్య, ఆర్ల నాగ శ్రీనివాసులు, సిద్ది సత్యం, యామా గుర్రప్ప,గుత్తి నరసింహుడు, ముకుందాపురం సంజీవరాయుడు, అర్జిగారి నరసింహుడు, కశెట్టి


శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి పూలమాల వేస్తున్న బలిజ సంఘం నాయకులు

నాగేశ్వరావు, సిద్ది నారాయణ, గ్రాంధి శ్రీను, జెట్టి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె:** శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలను శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆంజనేయస్వామి దేవస్థానంలో బలిజ సంఘం గౌరవాధ్యక్షులు సుర రామసుబ్బయ్య, అధ్యక్షులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శ్రీకృష్ణ దేవరాయలు చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీకష్ణదేవరాయ బలిజ సేవా సంఘం ఉపాధ్యక్షులు కొట్టె రవి ప్రకాష్, బండికారి వెంకటయ్య, జనరల్ సెక్రెటరీ నీలి శ్రీనివాసులు, జాయింట్ సెక్రెటరీలు కరకుల రామసుబ్బారెడ్డి, ఆకుల శాంతనుడు, ట్రెజరర్ నీలి వెంకట రమేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కూకుట్ల మద్దిలేటి, సాధనగిరి నాగార్జున, కోటపాటి సూర్యనారాయణ రెడ్డి, దూలం శంకర్ రెడ్డి, ఆకుల దస్తగిరి, ఓజ వెంకటసుబ్బయ్య, శిరిపి మనోహర్, తొక్కల నరహరి, బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.


శ్రీకృష్ణదేవరాయలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బలిజ సంఘం నాయకులు

రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే సురక్షిత ప్రయాణం

- ఆర్టీసీ డిఎం నాగేశ్వరరావు

ప్రజాశక్తి - నందికొట్కూరు

రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే సురక్షితంగా ప్రయాణం సాగించవచ్చని ఆర్టీసీ డిఎం నాగేశ్వరరావు అన్నారు. 34వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా నందికొట్కూరు పట్టణంలోనే స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో రోడ్డు భద్రత అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీఐ, విజయభాస్కర్, ఎస్ఐ ఎన్వి రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అన్నారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించి వానాలను నడపాలి అన్నారు. డ్రైవర్లు మద్యం తాగి వాహనాలు నడపొద్దని డ్రైవర్‌లని కోరారు. రోడ్డు సేఫ్టీ వారోత్సవాల్లో రోడ్డు భద్రతపై ప్రజలకు పూర్తిగా ఆహ్వాన కలిగి ఉండి సురక్షితంగా గమ్యాలకు చేరుకోవాలన్నారు. వాహనదారులకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు.

100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - పగిడ్యాల

వంద శాతం ఇంటి పన్నులను వసూలు చేయలని ఎంపిడిఒ వెంకటరమణ, ఇఒఆర్‌డి పుల్లయ్య పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆయ గ్రామ పంచాతీతీలలో ఇంటి పన్ను , కుళ్ళయి పన్ను వస్సులు చేస్తే పంచాయతీ అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. జీవో నంబర్ 2 తదితర అంవాలపై చర్చించినట్లు వారు తెలిపారు.

నరసాపురంలో ఘనంగా పారువేట ఉత్సవాలు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని నరసాపురం గ్రామంలో శుక్రవారం అహోబిల లక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తిమ్మన పల్లె గ్రామం నుంచి లక్ష్మీనరసింహస్వామి పారవేట ఉత్సవ పల్లకి గ్రామంలోకి చేరుకోగానే గ్రామ పెద్దలు ఉత్సవ పల్లకిని మంగళ వాయిద్యాలతో ఆహ్వానించి ఆనవాయితీ ప్రకారము తెలుపులపై కొలువు తెరిచి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్ఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని చక్రవర్తులపల్లె గ్రామంలో మహిళా రైతు ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి, ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజరు నరేంద్రరెడ్డిలు శుక్రవారం ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభిం చారు. అనంతరం ముత్యాలపాడు పరిధిలోని రైతు పుల్లయ్య ప్రకృతి వ్యవసాయంతో సాగుచేస్తున్న పొలాన్ని పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన ధాన్యం, ప్రకృతి వ్యవసాయ ఎరువులను విక్రయించే వనరుల కేంద్రాన్ని మహిళా రైతు ఏర్పాటు చేయడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. ప్రకృతి వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితోనే అధిక దిగుబడులు కూడా సాధిం చవచ్చని తెలియజేశారు.

అడవి పందుల దాడిలో పంట ధ్వంసం

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని వెలగలపల్లి పోలిమేరలో అడవి పందులు దాడిలో మొక్కజొన్న పంట ధ్వంసం అయినట్లు రైతు సూరేపల్లి సుభాన్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 4 ఎకరాలు కౌలు పొలంలో మొక్కజొన్న పంట సాగు చేశామని, దాదాపు రూ లక్ష దాకా పెట్టుబడులు పెట్టి సాగు చేశామన్నారు. పంట ఏపుగా పెరిగి కంకులు వచ్చాయని ఈ సమయంలో అడవి పందులు దాడి చేసి దాదాపు 2 ఎకరాల్లో మొక్కజొన్న పంటను అడవిపందులు పూర్తిగా ధ్వంసం చేశాయన్నారు. దీంతో దాదాపు రూ లక్ష రూపాయల దాకా పంట నష్టము జరిగి ఉంటుందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు దెబ్బతిన్న పంటను పరిశీలించి నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దెబ్బతిన్న పంటను వ్యవసాయ అసిస్టెంట్ పనింద్ర, వైసిపి యువ నాయకులు సింగతల మహేశ్వరరెడ్డి,హరి నారాయణ, సాహెబ్ హుస్సేన్, తదితరులు పరిశీలించారు.


ప్రచారం నిర్వహిస్తున్న విద్యార్థి సంఘం నేతలు

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

- ఎఐఎస్‌ఎఫ్, విద్యార్థి సంఘాలు

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న కత్తి నరసింహ రెడ్డి, పోతుల నాగరాజులను గెలిపించండి అని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థి సంఘాల నేతలు ధనుంజయ్, శివకృష్ణ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహ రెడ్డి, పోతుల నాగరాజులను గెలిపించా లని ఎఐఎస్‌ఎఫ్, విద్యార్థి సంఘాల నేతలు ధనుంజయ్, శివకృష్ణ నంద్యాలలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి, బీసీ,ఎస్సి,ఎస్టీ, మైనార్టీ విద్యార్థి,యువజన సంఘం నాయకులు రాజేష్ లు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడలకు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

ప్రజాశక్తి - మహానంది

గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదివే ఇద్దరు గిరిజన విద్యార్థులు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంబమ్మ శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ క్రీడ పోటీలకు ఎం. సుమంత్, ఈదన్న అనే విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రకాశం జిల్లా దొనకొండ వద్ద జరిగే పోటీల్లో శనివారం నుండి పాల్గొననున్నట్లు తెలిపారు. ఇందుకు స్థానిక ఉపాధ్యాయులతో పాటు డిస్టిక్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి హుస్సేనయ్య సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధిస్తారని ప్రధానోపాధ్యాయురాలు ఆశాభావం వ్యక్తం చేశారు.


పోటీలకు ఎంపికైన విద్యార్థులు


శివాలయం కార్యదర్శి నాగార్జున గౌడ్‌కు నగదు అందజేస్తున్న తలారి చంద్రశేఖర్, తదితర శివ స్వాములు

శివాలయం అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి-డోన్

పట్టణంలోని వైయస్ నగర్‌లో ఉండే శివాలయం అభివృద్ధి కోసం శుక్రవారం పట్టణానికి చెందిన తలారి చంద్రశేఖర్ రూ.25000ను శివాలయం కార్యదర్శి నాగార్జున గౌడ్‌కు అందించారు. ఈ సందర్భంగా శివాలయం కార్యదర్శి నాగార్జున గౌడ్ మాట్లాడుతూ శివాలయం అభివృద్ధి కోసం దాతలు సహకారం అందించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి, శ్రీరాములు,శ్రీను, ప్రసాద్, మహేష్, వెంకటరాముడు, మురళీధర్ రెడ్డి, ఈశ్వర్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

సినీనటి జమునకు నివాళులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రముఖ సినీనటి జమున ఆకస్మిక మృతితో ఆళ్లగడ్డలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆళ్లగడ్డ పట్టణంలో గతంలో సినీనటి జమున నివాసం ఉండేవారు. ఆళ్లగడ్డ లో ఆమె పేరుతో జమున వీధి కూడా ఉంది. ఆమె బంధువులు ఆర్యవైశ్య సోదరుడు మోహన్ రావు పట్టణంలో సాయి టీ స్టాల్ దుకాణం నిర్వహిస్తున్నారు. సినీనటి జమున తండ్రి వెంకటరామ గుప్తా తనకు పెద్ద తాత అవుతాడని మోహన్ రావు ప్రజాశక్తికి తెలిపారు. జమున చిన్నప్పుడు పట్టణంలోని గోకుల కృష్ణ ఆలయం సమీపంలో నివాసం ఉండేవారని ఆయన తెలిపారు. తనకు అక్క అవుతుందని ఆమె మృతి తమకు తీరని లోటు అన్నారు. ఈ సందర్భంగా జమున మృతికి అభిమానులు నివాళులర్పించారు.

ఫార్మా రంగంలో మెడికల్ స్క్రైబ్రింగ్ పోస్ట్‌లకు డిమాండ్

అక్విటీ సొల్యూషన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ శర్మ

ప్రజశక్తి - పాణ్యం

ఫార్మా రంగంలో మెడికల్ స్క్రైబ్రింగ్ ఉద్యోగాలకు డిమాండ్ ఉందని సికింద్రాబాద్‌లోని అక్విటీ సొల్యూషన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ శర్మ పేర్కొన్నారు. ఈ మేరకు శాంతి రాం ఫార్మసీ కళాశాలలో శుక్రవారం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శర్మ మాట్లాడుతూ పేషెంట్ మెడికల్ హిస్టరీని నమోదు చేసి డాక్టర్‌కు అందించే మెడికల్ స్క్రైబ్రింగ్ జాబ్‌లకు ఫార్మా రంగంలో డిమాండ్ ఉందన్నారు. మెడికల్ స్క్రైబ్ ప్రాథమిక విధులు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ మెయింటెయిన్ చేయడమేనని అన్నారు.


మాట్లాడుతున్న అక్విటీ సొల్యూషన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ శర్మ

మెడికల్ స్క్రైబ్‌లు వైద్యుల కోసం రెఫరల్ లెటర్‌లను రూపొందిస్తారని, అపాయింట్‌మెంట్‌లను బుక్ చేస్తారని అన్నారు. ఇందువల్ల ఎమర్జెన్సీ సమయంలో వైద్యులు రోగికి తక్షణ వైద్య సాయం అందించవచ్చని అన్నారు. దేశ వ్యాప్తంగా మెడికల్ స్క్రైబ్రింగ్ ఉద్యోగాలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న ఫార్మసీ విద్యార్థులు అప్లై చేసుకోవ చ్చని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధు సూధన్ శెట్టి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ ప్రజల కోసమే పూజలు

- సర్పంచ్ డి హుసేన్ బి గుర్రప్ప

ప్రజాశక్తి - శిరివెళ్ల

గ్రామంలోని ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, పాడి పంటలు, సిరి సంపదలతో తులతుగాలన్న సదుద్దేశంతో యజ్ఞంలో పాల్గొని విశేష పూజలు నిర్వహించినట్లు శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ డి హుస్సేన్ బి గర్రప్ప పేర్కొన్నారు. గ్రామ ప్రముఖ పెద్ద, వంకదార పెద్ద సుబ్బ సత్యనారాయణ, ఆలయ చైర్మన్ లు,దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈఓ ఆధ్వర్యంలో జరుగుతున్న ధ్వజ స్తంభ ప్రతిష్టా కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన యజ్ఞంలో సుమారు 200 వందల మందికి పైగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ డి హుస్సేన్ బి గుర్రప్ప మాట్లాడారు. 50 యజ్ఞ గుండాలు,100 మంది వేద పండితులు, అర్చక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటపాటీ శ్రీనివాసాచార్యులు వారి పర్యేక్షణలో వంకధార పెద్ద సుబ్బ సత్యనారాయణ అధ్వర్యంలో ధ్వజస్తంబ ప్రతిష్టా మహోత్సవాలు ఆధ్యాత్మిక వైభవం సంతరించుకున్నాయి.


యజ్ఞంలో పాల్గొన్న డి హుసేన్ బి గుర్రప్ప దంపతులు

జాతీయ స్థాయిలో డోన్ గురుకుల కళాశాల విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-డోన్

జాతీయ స్థాయిలో డోన్ అంబేద్కర్ గురుకుల కళాశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. ఏక్ భారత్ శ్రేష్ట భారత్ షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు ఈ నెల 20 నుంచి 23 వరకూ బెంగళూరులోని కరీవ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీల్లో డోన్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో ఎంపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న వై.మౌనిక రెడ్డి, మౌనిక ద్వితీయ స్థానంలో నిలిచారు. వారితో పాటు విజయవాడలో జరిగిన సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన పుష్పావతిని కళాశాల ప్రిన్సిపల్ గీత, పిడి స్వరూప, పిఇటి జయమ్మ, అధ్యాపకులు అభినందించారు.


ప్రతిభ చాటిన విద్యార్థులతో ప్రిన్సిపల్, సిబ్బంది

యువ గళంతో సైకో పాలన అంతం : టిడిపి

ప్రజాశక్తి - మహానంది


టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువ గళం పాదయాత్రతో రాష్ట్రంలో సైకో పాలన అంతం అవుతుందని మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. యువ గల్లం పాదయాత్రకు సంఘీభావంగా మహానంది మండల టిడిపి నాయకులు మహానందిలోని గరుడ నందికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహం నుంచి అయ్యన్న అరుగు వరకు పాదయాత్రగా వెళ్లి ఆ గ్రామంలో ఇదేం కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పార్టీ కన్వీనర్ ఉల్లి మధు, మండల యూనిట్ ఇంచార్జీలు చంద్రమౌళేశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కాకర్ల శివ, మండల టిడిపి నాయకులు గడ్డం నాగ పుల్లయ్య, కంచర్ల శివ, శ్రీనివాసులు, నాగరాజు మా రెడ్డి సుబ్రహ్మణ్యం బాబు, అబ్దుల్లా, మౌలాలి, కిట్టు పలువురు పాల్గొన్నారు. **బేతంచర్ల :** యువ గళం పాద యాత్ర విజయవంతంగా కొనసాగాలని సంఘీభావంగా బేతంచెర్ల మండలంలో డోన్ నియోజకవర్గం ఇన్చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు మండలంలో టిడిపి ఆధ్వర్యంలో ఆర్ఎస్ రంగాపురం నుండి శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి పుణ్యక్షేత్రం వరకు టిడిపి నాయకులు పాదయాత్ర చేసి కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల నాగరాజు, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర నాయక్, నంద్యాల పార్లమెంట్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పి రూబెన్, ఎస్సీ సెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు లొద్ద శేఖర్ బేతంచెర్ల మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడు సి రాముడు మాట్లాడారు. మాధవ్, నాగముని, మద్దిలేటి, వెంకటరాముడు, శ్రీనివాస గౌడ్, తదితరులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూరు :** రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలనలో ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడుతూ రాక్షస పాలన సాగిస్తున్నా రని మండల టిడిపి నాయకులు నందిపాటి నరసింహారెడ్డి, కంచర్ల సురేష్ రెడ్డి,బొల్లవరం మల్లేశ్వర రెడ్డి,బైరెడ్డి సుబ్బారెడ్డి,స్థానిక నాయకులు చిన్న లింగారెడ్డి, శ్రీనివాసరెడ్డిలు అన్నారు. శుక్రవారం మండలంలోని జిసి పాలెం గ్రామంలో ఇదేమీ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర విజయవంతం కావాలని ర్యాలీ చేశారు. అనంతరం టిడిపి నాయకులు జాకీర్ ఖాన్,సిద్దయ్య,బుగ్గ రాముడు, నాగేశ్వరరెడ్డి, కృష్ణారెడ్డి, పెద్దదేవలాపురం సర్పంచ్ పెద్దన్న,ప్రసాద్ ,రామలింగం నందయ్య తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** మండలంలోని వెంకటాపురం గ్రామంలో శుక్రవారం రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు నిర్వహించారు. పెరిగిన నిత్యవసర ధరలు ప్రజలపై పడుతున్న భారాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు రాజేంద్రరెడ్డి, మండల నాయకులు మల్లికార్జునెడ్డి, సుబ్బరాజు, రమేష్ గౌడ్, వెన్న శ్రీధర్ రెడ్డి, రమణ, తదితరులు పాల్గొన్నారు.


బేతంచర్ల : మాట్లాడుతున్న టిడిపి నాయకులు

పశు సంచార వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు పట్టణంలోని పటేల్ సెంటర్లో పశువుల కోసం ఏర్పాటు చేసిన పశువు సంచార వాహనాన్ని నందికొట్కూరు నియోజక వర్గ ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ శుక్రవారం ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పశువులు వ్యాధి బారిన పడినప్పుడు పశు వైద్య సేవలను ఉపయోగించుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ హాజీ అబ్దుల్ షుకూర్, నందికొ ట్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, మండల తహశీల్దార్ రాజశేఖర బాబు, మున్సిపల్ కమిషనర్ కిషోర్, పశు సంవర్ధక శాఖ జేడీఏ రామాంజనేయులు, ఏడి వరప్రసాద్, నందికొ ట్కూరు సింగిల్ విండో చైర్మన్ సగినేల. ఉసేనయ్య, మాజీ కౌన్సిలర్ దేశెట్టి శ్రీనివాసులు, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వనజ, వైసీపీ నాయకులు తమడపల్లి విక్టర్, రిటైర్డు పోలీస్ అధికారి పెరుమాల.జాన్, బిజినవేముల మహేష్, ప్రవీణ్,ముజీబ్,రహంతుల్లా, ఇనాయతుల్లా, రియాజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సంచార అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్

రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు కొలిమిగుండ్ల విద్యార్థులు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు కొలిమిగుండ్ల విద్యార్థులు ఎంపికైనట్లు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వైవిఎస్ నారాయణరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్కూల్ కమిటీ చైర్మన్ గువ్వల వెంకటేశ్వర్ రెడ్డి, ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు వైవిఎస్ నారాయణరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ శిక్షావలిలు మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈనెల 28 నుండిఇ 30వ తేదీ వరకు కాకినాడలో జరుగు పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని తెలియజేశారు. అండర్ 14 విభాగంలో ఇందు హాజీర్, సుధాకర్‌లు, అండర్ 17 విభాగంలో ధనలక్ష్మి, సాయికిరణ్ ఎంపికైనట్లు వారు తెలిపారు. విద్యార్థులు క్రీడల నందు మంచి ప్రతిభ చూపి జాతీయ స్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు.

సేవలకు ఉత్తమ పురస్కారాలు

5వ పేజీ తరువాయి..

నంద్యాల : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లాలో నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలను గుర్తించి జిల్లా కలెక్టర్ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ మారుతికుమార్,మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు ఉస్మాన్ బాషాలు జిల్లా కలెక్టర్ డాక్టర్ మనాజిర్ జిలానీ సామూన్, జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డిల చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ దస్తగిరి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సొసైటీని గుర్తించి ప్రశంసాపత్రం అందించడం వల్ల తమపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. జిల్లాలో జిల్లా కలెక్టర్, డిఆర్ఓ, ఆర్డిఓల ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. **నంద్యాల రూరల్ :** నంద్యాల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో పశు వైద్య శాల లో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న రామునికి గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవలకు గాను ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా రాముడుని కొత్తపల్లి గ్రామ పశు యజమానులు,ప్రజలు తోటి ఉద్యోగులు గ్రామ నాయకులు అభినందించారు. **బెస్ట్ అవార్డు సీసీకి సన్మానం : మిడుతూరు :** ఉత్తమ అవార్డు పొందిన సిసి కృష్ణారెడ్డికి మండల సమాఖ్యలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ సుబ్బయ్య గారి ఆధ్వర్యంలో సన్మానం చేశారు. మండల తహసిల్దార్ సిరాజుద్దీన్, ఎంపిడిఒ నాగశేషాచలం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


నంద్యాల : ప్రసంశ పత్రం అందుకుంటున్న రెడ్‌క్రాస్ సొసాటీ సభ్యులు


ఆత్మకూరు ఆర్డీవో దాసులు సన్మానిస్తున్న సామాజిక కార్యకర్తలు

ఆర్‌డిఒకు ఘన సన్మానం

ప్రజాశక్తి - ఆత్మకూరు

ప్రజలకు అందించిన సేవలు గుర్తించి గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా ఉత్తమ అధికారి పురస్కార ప్రశంస పత్రం అందుకున్న ఆత్మకూర్ రెవెన్యూ డివిజన్ అధికారి మిరియాల దాస్‌కు శుక్రవారం పట్టణానికి చెందిన మైనార్టీ సామాజిక సేవకుడు రేడియం నూర్ ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలతో శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఏర్పడిన తర్వాత రెవెన్యూ డివిజన్లో మొదటిసారిగా ఉత్తమ అధికారిగా గుర్తింపు తెచ్చుకున్న డివిజన్ అధికారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. బడుగు బలహీన వర్గాల అన్ని విధాలుగా సమన్యాయం చేసే అధికారులకు మైనార్టీ సామాజిక సేవకుడిగా ఉత్తమ అధికారికి సన్మానాలు చేయడం జరిగింద న్నారు. కార్యక్రమంలో జోహా హాస్పిటల్ డైరెక్టర్ మక్బూల్ బాష, ఆకుల సలాం అన్వర్ సాదత్, టీచర్ ఖాజ, పాల్గొన్నారు.

In the court of senior civil Judge : Dhone
EA 25/2022 in EP 01/2022 in OS 538/2014

G.Jyothi. ...Petitioner/Transferee-Decree Holder

V/s

1.P.Subbaiah. ...Original Decree Holder
2.B.Srinivasulu S/o B.Mahanandaiah
aged about 53 years, Businesss,
R/o H.No.8-1-168-21, Kothapeta,
Dhone Town and Mandal, Kurnool Dist.
...Respondent/Judgement Debtor

Notice to Respondent/Judgement Debtor u/o 6Rule 17 and sec 141 of C.P.C

ఈ కేసు నందు Petitioner/Transferee-Decree Holder తన Transferee-Decree Amount ను రాబట్టుకొనుటకు Respondent/Judgement Deptor యొక్క Property ని జప్తిచేసి Sale చేయడానికి పై కోర్టు నందు పై Execution Petition వేసి యున్నారు. కానీ Property యొక్క Southern Boundary ని Plot No 164,130 అని వ్రాయుటకు బదలుగా Plot No 166,130 అని పొరపాటుగా వ్రాసినారు.

ప్రస్తుతం Petitioner/Transferee-Decree Holder సదరు Southern Boundary Amendment చెయ్యడానికి పై Petition వేసి యున్నారు. కావున కోర్టు వారు 03/02/2023 తారిఖున వాయిదా వేసి యున్నారు. కావున మీరు కాని మీ తరపు Advocate ద్వారా కానీ 03/02/2023 తారీఖున ఉదయం 10.30 గంటలకు హాజరు కావలెయును. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించడం జరుగుననిం తెల్పడము అయినది.

//By Court Order//

G.Madhusudhana Rao,
Advocate,
Petitioner/Transferee-Decree Holder
Dhone, Nandyal Dist.
Cell : 9441733503